# ప్రజాస్వరం

PRAJASWARAM

తెలుగు దినపత్రిక

MHR TV

మెదక్ | సంపుటి: 19 సంచిక : 16 | బుధవారం, 17 సెప్టెంబర్ 2025 | పేజీలు: 08 వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamada-Vijayawada-Guntur-Vizag Adilabad Kurnool | www.prajaswaramdaily.com


ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌కు

## హైదరాబాద్ అనువైన నగరం



ఇది సృజనాత్మకతకు, శాస్త్ర, సాంకేతిక రంగాలకు హబ్ లాంటిది

2030 నాటికి ఈవీ బ్యాటరీలకు, పునరుత్పాదక శక్తి సాంకేతికతకు డిమాండ్

జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్, జై అనుసంధాన్.. స్వయం సమృద్ధికి క్రిటికల్ మినరల్స్ కీలకం

'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' సెమినార్‌లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

కేంద్ర గనుల శాఖ ఆధ్వర్యంలో గచ్చిబౌలిలోని టీహబ్‌లో నిర్వహించిన నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్ (ఎన్సీఎంఎం) 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' సెమినార్‌లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రసంగించారు. పరిశోధనలు, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌కు హైదరాబాద్ అనువైన నగరమని.. ఇది సృజనాత్మకతకు, శాస్త్ర, సాంకేతిక రంగాలకు హబ్ లాంటిదని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత ప్రపంచ పరిస్థితులు, ఉత్పత్తుల సరఫరాలో ఇబ్బందుల నేపథ్యంలో స్వదేశీ పరిజ్ఞానం యొక్క ప్రాముఖ్యత పెరిగిందని కిషన్ రెడ్డి అన్నారు. 2030 నాటికి ఈవీ బ్యాటరీలకు, పునరుత్పాదక శక్తి సాంకేతికతకు డిమాండ్ మూడు రెట్లు పెరుగుతుందని, దీనితో క్రిటికల్ మినరల్స్ అవసరం కూడా పెరుగుతుందని ఆయన చెప్పారు. ఈ రంగంలో మరిన్ని పరిశోధనలు జరగాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎన్సీఎంఎం కింద ఇప్పటికే దేశంలో 4 ఐఐటీలు, 3 రీసెర్చ్ ల్యాబొరేటరీలను "సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌లు" గా అభివృద్ధి చేశామని కిషన్ రెడ్డి వెల్లడించారు. 2047 నాటికి భారతదేశం ఆత్మనిర్భర్ దేశంగా, ప్రపంచంలోనే మూడో

..మిగతా 2లో



## పాల ప్యాకెట్లకే పైసల్లేవు

రూ.200, రూ.500తో పూట గడవడమే కష్టంగా ఉంది

3 కోట్లు ఎక్కడ నుంచి తెస్తాం సార్

ఒక్కడు బాగుపడితే కుటుంబాన్ని చూసుకుంటాడని ఆశపడ్డం

డబ్బులు ఇచ్చారని చెప్పడం సరికాదు

టీజీపీఎస్సీ గ్రూప్–1 ర్యాంకర్ తల్లి ఆవేదన

సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో మీడియా సమావేశం

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

గ్రూప్ -1 మెయిన్స్ పేపర్లు రీవాల్యుయేషన్ చేయాలని, లేనిపక్షంలో ఎగ్జామ్ మళ్లీ నిర్వహించాలని తెలంగాణ హైకోర్టు సింగిల్ బెంచ్ ఇటీవల తీర్పు వెలువరించింది. అయితే రూ.3 కోట్లు ఇచ్చి గ్రూప్ 1 ఉద్యోగాలు సాధించారని, ఇది రూ.1700 కోట్ల స్కామ్ జరిగిందని ఆరోపణలు రావడంతో ర్యాంకర్ల తల్లిదండ్రులు సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతూ ఆవేదన వ్యక్తం చేశారు. ఓ ర్యాంకర్ తల్లి మీడియాతో మాట్లాడుతూ.. తనకు ఏడుగురు బిడ్డలు, ఓ బాబు ఉన్నారని.. కూలీనాలి చేసుకుని వాళ్లను ప్రయోజకులు చేశానన్నారు. కొందరు పిల్లల్ని పనికి పంపించి ఒకర్ని చదివిపించి ఉద్యోగం వచ్చేందుకు కష్టపడ్డాం. పాల ప్యాకెట్‌కు పైసలు లేవంటే మీరు రూ.3 కోట్లు ఇచ్చారంటున్నారు. ఎక్కడి నుంచి

..మిగతా 6లో

02

అర్ధరాత్రి నుండి ఆరోగ్యశ్రీ

## సేవలు బంద్

రాష్ట్రంలోని 323 ప్రైవేట్ ఆసుపత్రుల్లో నిలిచిపోనున్న సేవలు

రూ. 1400 కోట్ల బకాయిలను విడుదల చేయాలని డిమాండ్

బకాయిలు చెల్లించకపోవడంతో భారంగా ఆసుపత్రుల నిర్వహణ

అందుకే ఈ నిర్ణయం తీసుకున్నాం : నెట్‌వర్క్ హాస్పిటల్స్ ప్రెసిడెంట్ డాక్టర్ వదిరాజు రాకేష్

భక్తుల డబ్బులు

## పెళ్లి మండపాలకు కాదు

దేవాలయ నిధులతో కల్యాణ మండపాల నిర్మాణంపై వివాదం

తమిళనాడు ప్రభుత్వ ఉత్తర్వులను రద్దు చేసిన మద్రాస్ హైకోర్టు

హైకోర్టు తీర్పుపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరణ

నిధులను విద్య, వైద్యం వంటి సేవా కార్యక్రమాలకు వాడాలని సూచన

నవంబర్ 19న తదుపరి విచారణ జరుపుతామని వెల్లడి



**నేషనల్ బ్యూరో, ప్రజాస్వరం :**

దేవాలయాలకు భక్తులు సమర్పించే కానుకలు, నిధులు కల్యాణ మండపాలు నిర్మించడానికి కాదని సుప్రీంకోర్టు మంగళవారం కీలక వ్యాఖ్యలు చేసింది. ఆలయ నిధులను ప్రభుత్వ నిధులుగా పరిగణించరాదని స్పష్టం చేస్తూ మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే

..మిగతా 2లో



కట్టలు కట్టలుగా

## నగదు పట్టివేత

విద్యుత్ శాఖ అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ ఇంటిపై ఏసీబీ సోదాలు

ఆయన బంధువులు, బినామీల ఇళ్లపై కూడా..

18 చోట్ల సోదాలు, 200 కోట్ల ఆస్తులు గుర్తింపు!



తగ్గించిన జీఎస్టీ ప్రయోజనాలు

## ప్రజలకు చేరాలి

జీఎస్టీ తగ్గింపు వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఐదు వేల కోట్ల నష్టం

ఈ నిర్ణయం ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉండాలనేదే మా ఉద్దేశం

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీలో ట్రేడర్స్ అసోసియేషన్‌తో భేటీ

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

వస్తువులు, సేవల పన్ను (జీఎస్టీ) రేట్ల సవరణ తర్వాత డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీలో ట్రేడర్స్ అసోసియేషన్‌తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో జీఎస్టీ పన్నుల తగ్గింపు, దాని ప్రయోజనాలు ప్రజలకు ఎలా చేరాలనే అంశాలపై ప్రధానంగా చర్చించారు. ఈ సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. జీఎస్టీ తగ్గించడం

..మిగతా 2లో



## మెట్రో స్టేషన్‌లో పాస్‌పోర్ట్ సేవలు

ఎంజీబీఎస్ మెట్రో స్టేషన్‌లో పాస్ పోర్ట్ సేవా కేంద్రం ప్రారంభం

దేశంలోనే మొట్టమొదటి సారిగా..

పాస్ పోర్ట్ ఇవ్వడంలో దేశంలోనే హైదరాబాద్ ఐదవ స్థానం

మెట్రో ఎక్కిన.. దిగిన కనిపించేలా పాస్ పోర్ట్ సేవ కేంద్రం

02

అన్ని పార్టీలకు ప్రతిష్టాత్మకంగా

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

స్పెషల్ ఎంట్రన్స్ టెస్ట్‌గా భావిస్తున్న బీజేపీ..

క్రమం తప్పకుండా తిరుగుతున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి..

లోకల్ ఎంపీగా జూబ్లీహిల్స్ మీద స్పెషల్ ఫోకస్..

మానిటరింగ్, బూత్ స్థాయి ఇన్చార్జ్‌ల నియామకం పూర్తి..

లోకల్ ఎంపీగా కిషన్‌రెడ్డి వ్యక్తిగత ప్రతిష్టకు ముడి..

రాష్ట్ర పార్టీ కొత్త అధ్యక్షుడు రామచంద్రరావుకు అగ్ని పరీక్షేనా?..

రామచంద్రరావు వ్యూహంపై పార్టీలో ఉత్కంఠ..

రామచంద్రరావుది గోల్డెన్ హ్యాండా? మరోటా అన్న చర్చ..

**హైదరాబాద్, ప్రజాస్వరం**

తెలంగాణ పొలిటికల్ ఫోకస్ మొత్తం ఇప్పుడు జూబ్లీహిల్స్ వైపు మళ్ళుతోంది. ఈ ఉప ఎన్నిక అన్ని పార్టీలకు ప్రతిష్టాత్మకం కావడంతో హోరా హోరీగా ఎత్తులకు పై ఎత్తులు వేస్తున్నాయి ప్రధాన రాజకీయపక్షాలు. దీంతో ఉప ఎన్నిక నోటిఫికేషన్ కూడా రాకముందే పొలిటికల్ వార్ మొదలైపోయింది. రాష్ట్రంలో అధికారంలో ఉన్నందున ఎట్టి పరిస్థితుల్లో ఇక్కడ గెలవాలని

..మిగతా 6లో

వణికించిన క్లౌడ్ బరస్ట్

హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌ను ముంచెత్తిన భారీ వర్షాలు

కొండచరియలు విరిగిపడి హిమాచల్‌లో ముగ్గురు దుర్మరణం

వరద నీటిలో కొట్టుకుపోయిన 20కి పైగా బస్సులు, ఇతర వాహనాలు

ధ్వంసమైన రోడ్లు, ఇళ్లు, దుకాణాలు.. అస్తవ్యస్తమైన జనజీవనం

సీఎంలతో మాట్లాడిన ప్రధాని మోదీ, అమిత్ షా.. సహాయక చర్యలు ముమ్మరం

ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రులు, అధికారులు



02

# భక్తుల డబ్బులు పెళ్లి మండపాలకు కాదు

మొదటిపేజీ తరువాయి

విధించడానికి సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. తమిళనాడులోని ఐదు ప్రముఖ దేవాలయాల నిధులను ఉపయోగించి, వివిధ ప్రాంతాల్లో కల్యాణ మండపాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపిన మద్రాస్ హైకోర్టులోని మదురై ధర్మాసనం, ఆ ఉత్తర్వులను ఆగస్టు 19న రద్దు చేసింది. అద్దె ప్రాతిపదికన వివాహ వేడుకల కోసం మండపాలు నిర్మించడం అనేది "మతపరమైన కార్యక్రమాల" పరిధిలోకి రాదని తన తీర్పులో స్పష్టం చేసింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. "దేవాలయ అభివృద్ధి కోసమో, ఇతర మంచి పనుల కోసమో భక్తులు విరాళాలు ఇస్తారు. అంతేగానీ, కల్యాణ మండపాలు కట్టడానికి కాదు" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. "ఒకవేళ ఆలయ ప్రాంగణంలో ఉన్న మండపంలో వివాహ వేడుక జరుగుతుంటే, అక్కడ అసభ్యకరమైన పాటలు పెడితే అది సరైన విధానం అవుతుందా?" అని ధర్మాసనం ప్రశ్నించింది. ఆ నిధులను విద్య, వైద్య సంస్థల ఏర్పాటు వంటి సేవా కార్యక్రమాలకు వినియోగించాలని సూచించింది. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరైనదేనా కాదా అనేదే ఇక్కడ కీలకమని ధర్మాసనం పేర్కొంది. హైకోర్టు తీర్పుపై స్టే విధించడానికి నిరాకరించిన సుప్రీంకోర్టు, ఈ అంశంపై పూర్తిస్థాయి విచారణ జరుపుతామని తెలిపింది. తదుపరి విచారణను నవంబర్ 19వ తేదీకి వాయిదా వేసింది.



## తగ్గించిన జీఎస్టీ ప్రయోజనాలు
# ప్రజలకు చేరాలి

మొదటిపేజీ తరువాయి

వల్ల కలిగే ప్రయోజనాలు ప్రజలందరికీ అందాలని స్పష్టం చేశారు. విధానపరమైన నిర్ణయాలు ఎన్ని తీసుకున్నా.. వాటి ప్రయోజనాలు సామాన్య ప్రజలకు అందాలని ఆయన అన్నారు. జీఎస్టీ తగ్గింపు వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఐదు వేల కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతున్నప్పటికీ, ఈ నిర్ణయం ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉండాలనే ఉద్దేశంతోనే తీసుకున్నామని తెలిపారు. మధ్య తరగతి ప్రజలు, రైతులకు ఉపయోగపడే వస్తువులు అందుబాటులో ఉండాలని ప్రభుత్వం భావిస్తోందని ఆయన పేర్కొన్నారు. జీఎస్టీ తగ్గించిన వస్తువుల ధరల వివరాలను వ్యాపారులు తప్పనిసరిగా డిస్‌ప్లే చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. షోరూమ్‌ల ముందు కచ్చితంగా రేట్ల ధర పట్టికలు పెట్టాలని.. అప్పుడే, ప్రజలకు ప్రభుత్వ నిర్ణయంపై అవగాహన వస్తుందని ఆయన కోరారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం ఏ అంశంపైన అయినా చర్చించడానికి సిద్ధంగా ఉందని భట్టి విక్రమార్క తెలిపారు. వ్యాపారస్తులకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని, తక్షణమే స్పందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రభుత్వంతో వ్యాపారులు కలిసి పనిచేసి జీఎస్టీ సవరణ ప్రయోజనాలను ప్రజలకు చేర్చాలని ఆయన కోరారు.



# కట్టలు కట్టలుగా నగదు పట్టివేత

- విద్యుత్ శాఖ అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ ఇంటిపై ఏసీబీ సోదాలు
- ఆయన బంధువులు, బినామీల ఇళ్లపై కూడా..
- 18 చోట్ల సోదాలు, 200 కోట్ల ఆస్తులు గుర్తింపు!

తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :

ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణల నేపథ్యంలో విద్యుత్ శాఖ అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ అంబేద్కర్ ఇల్లు, ఆయన బంధువులు, బినామీల ఇళ్లపై అవినీతి నిరోధక శాఖ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ దాడుల్లో అక్రమ ఆస్తులు భారీగా బయట పడ్డాయి. ఏసీబీ బృందాలు ఒకేసారి 18 చోట్ల సోదాలు నిర్వహించాయి. ఇందుకు సంబంధించి ఇంకా అంబేద్కర్, ఆయన బినామీలు, బంధువులకు సంబంధించిన ఇళ్లలో సోదాలు కొనసాగుతున్నాయి. ఈ దాడుల్లో ఇప్పటివరకు దాదాపు రూ. 200 కోట్లకు పైగా విలువైన ఆస్తులు ఉన్నట్లు ఏసీబీ గుర్తించింది. ప్రతి పనికి లంచం తీసుకునే అలవాటు అంబేద్కర్‌కు ఉన్నట్లు ఆరోపణలున్నాయి. గచ్చిబౌలిలో ఉన్న అంబేద్కర్ బినామీ సతీష్ ఇంట్లో ఏసీబీ అధికారులు నిర్వహించిన సోదాల్లో రూ. 2 కోట్ల నగదు స్వాధీనం చేసుకున్నారు. అలాగే, గచ్చిబౌలిలో ఒక ఖరీదైన భవనాన్ని కూడా గుర్తించారు. అంతేకాకుండా, సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్‌లో అంబేద్కర్‌కు 10 ఎకరాల వ్యవసాయ భూమి, వెయ్యి గజాల్లో ఫామ్‌హౌస్ ఉన్నట్లుగా అధికారులు వెల్లడించారు. హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్, నల్గొండ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు 15 బృందాలుగా విడిపోయి సోదాలు నిర్వహిస్తున్నారు. ఈ దాడుల్లో లభించిన వ్యవసాయ భూముల పత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సోదాలు పూర్తయిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఏసీబీ డీఎస్పీ ఆనంద్ తెలిపారు. ఈ కేసులో ఇంకా ఎవరెవరు భాగం పంచుకున్నారనే దానిపై విచారణ కొనసాగుతోంది.

# వణికించిన 'క్లౌడ్ బరస్ట్'

- హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌ను ముంచెత్తిన భారీ వర్షాలు
- కొండచరియలు విరిగిపడి హిమాచల్‌లో ముగ్గురు దుర్మరణం
- వరద నీటిలో కొట్టుకుపోయిన 20కి పైగా బస్సులు, ఇతర వాహనాలు
- ధ్వంసమైన రోడ్లు, ఇళ్లు, దుకాణాలు.. అస్తవ్యస్తమైన జనజీవనం
- సీఎంలతో మాట్లాడిన ప్రధాని మోదీ, అమిత్ షా.. సహాయక చర్యలు ముమ్మరం
- ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రులు, అధికారులు

నేషనల్ బ్యూరో, ప్రజాస్వరం :



ఉత్తర భారతంలోని హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలను క్లౌడ్ బరస్ట్ వణికించింది. సోమవారం రాత్రి నుంచి మంగళవారం తెల్లవారుజాము వరకు కురిసిన కుండపోత వర్షాలు, ఆకస్మిక వరదలు ఈ రెండు రాష్ట్రాల్లో తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. ఈ ప్రకృతి బీభత్సానికి హిమాచల్ ప్రదేశ్‌లో ముగ్గురు మృతి చెందగా, రెండు రాష్ట్రాల్లోనూ భారీ ఆస్తి నష్టం సంభవించింది. వంతెనలు, రోడ్లు కొట్టుకుపోవడంతో రవాణా వ్యవస్థ స్తంభించి, జనజీవనం పూర్తిగా అస్తవ్యస్తమైంది. హిమాచల్ ప్రదేశ్‌లోని మండీ జిల్లాలో ఈ వర్షాల ప్రభావం అత్యంత తీవ్రంగా ఉంది. జిల్లాలోని నిహ్రీ ప్రాంతంలో కొండచరియలు విరిగిపడి ఒక ఇంటిపై పడటంతో ముగ్గురు అక్కడికక్కడే మరణించారని, మరో ఇద్దరిని సహాయక బృందాలు సురక్షితంగా కాపాడాయని జిల్లా ఎస్పీ సాక్షి వర్మ తెలిపారు. ఇక ధర్మపూర్ పట్టణంలోని బస్ స్టాండ్ పూర్తిగా వరద నీటిలో మునిగిపోయింది. వరద ప్రవాహానికి 20కి పైగా ప్రభుత్వ బస్సులు, ఇతర వాహనాలు కొట్టుకుపోయాయని, సమీపంలోని వర్క్‌షాప్‌లు, పంప్ హౌస్‌లు, దుకాణాలు కూడా ధ్వంసమయ్యాయని ఉప ముఖ్యమంత్రి ముఖేశ్ అగ్నిహోత్రి ఫేస్‌బుక్‌లో పేర్కొన్నారు. అటు రాజధాని సిమ్లాలోనూ పలుచోట్ల కొండచరియలు విరిగిపడటంతో ప్రధాన రహదారులు మూసుకుపోయాయి. ఇక, ఉత్తరాఖండ్‌లోనూ పరిస్థితి భిన్నంగా ఏమీ లేదు. ముఖ్యంగా రాజధాని డెహ్రాడూన్‌లోని సహస్రధార, రాయ్‌పూర్, మాల్దేవతా ప్రాంతాలు అతలాకుతలమయ్యాయి. సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి సహస్రధార నది ఉప్పొంగి ప్రవహించడంతో హోటళ్లు, దుకాణాల్లోకి వరద నీరు, బురద చేరి తీవ్ర నష్టం వాటిల్లింది. మాల్దేవతా ప్రాంతంలో ఏకంగా 100 మీటర్ల పొడవైన రోడ్డు వరద ప్రవాహానికి పూర్తిగా కొట్టుకుపోయింది. దీంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ప్రకృతి విపత్తుపై రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు వేగంగా స్పందించాయి. ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి మంగళవారం ఉదయం ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించి, అధికారులతో సమీక్షించారు. సహాయక చర్యలు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నాయని, రహదారులను పునరుద్ధరించే పనులు ముమ్మరం చేశామని ఆయన తెలిపారు. సహస్రధార నదిలో చిక్కుకుపోయిన ఐదుగురిని రాష్ట్ర విపత్తు స్పందన దళం (ఎస్డీఆర్ఎఫ్), పోలీసులు కలిసి రక్షించారని వెల్లడించారు. మరోవైపు, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా మంగళవారం ఉదయం ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామితో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కేంద్రం నుంచి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం రెండు రాష్ట్రాల్లోనూ సహాయక బృందాలు నిరంతరాయంగా పనిచేస్తున్నాయి.



# మెట్రో స్టేషన్‌లో పాస్‌పోర్ట్ సేవలు

- ఎంజీబీఎస్ మెట్రో స్టేషన్‌లో పాస్ పోర్ట్ సేవా కేంద్రం ప్రారంభం
- దేశంలోనే మొట్టమొదటి సారిగా..
- పాస్ పోర్ట్ ఇవ్వడంలో దేశంలోనే హైదరాబాద్ ఐదవ స్థానం
- మెట్రో ఎక్కిన.. దిగిన కనిపించేలా పాస్ పోర్ట్ సేవ కేంద్రం

తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :

ఎంజీబీఎస్ మెట్రో స్టేషన్‌లో పాస్ పోర్ట్ సేవా కేంద్రం ప్రారంభమైంది.. మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ సేవలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశంలోనే మొట్టమొదటి సారిగా మెట్రో స్టేషన్‌లో పాస్ పోర్ట్ సేవలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు.. పాస్ పోర్ట్ ఇవ్వడంలో దేశంలోనే హైదరాబాద్ ఐదవ స్థానంలో ఉందన్నారు.. తెలంగాణలో ఇప్పటి వరకు ఐదు పాస్ పోర్ట్ సేవ కేంద్రాలు ఉన్నాయని వివరించారు.. తెలంగాణాలో రోజుకు 4500 పాస్ పోర్టులు ఇచ్చే సౌకర్యం ఉంది.. కానీ 1200, 1400 వందలే ఇస్తున్నారని.. దీన్ని విస్తరించాలని సూచించారు.. బయట దేశాలకు వెళ్తే భారతీయులుగా మన గుర్తింపు పాస్ పోర్ట్ అని మంత్రి చెప్పారు. అవసరం ఉన్న లేకున్నా పాస్ పోర్ట్ తీసుకోవాలని యువతకు సూచించారు. అత్యవసర సమయంలో రావాలంటే వచ్చేది కాదని.. అందుకే ముందే తీసుకోవాలన్నారు. మెట్రో ఎక్కిన.. దిగిన పాస్ పోర్ట్ సేవ కేంద్రం కనబడుతుందన్నారు. పాస్ పోర్ట్ వెరిఫికేషన్ లో ఎటువంటి జాప్యం ఉండదని స్పష్టం చేశారు.. వెరిఫికేషన్ లో ఆలస్యం చేయకుండా పోలీసులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. మరోవైపు.. ఈ అంశంపై హైదరాబాద్ ఎంపీ, ఎంఐఎం నేత అసదుద్దీన్ ఒవైసీ స్పందించారు. "సౌత్ హైదరాబాద్ కు ఈరోజు మంచి శుభవార్త.. సౌత్ హైదరాబాద్ కు పాస్ పోర్ట్ సేవ కేంద్రం అందుబాటులోకి వచ్చింది.. ఈ సేవ కేంద్రం కోసం నేను అనేక సార్లు ప్రభుత్వాన్ని సంప్రదించాను.. ఒకే చోట పాస్ పోర్ట్ సేవలు పొందాలంటే ఇబ్బంది ఉండేది.. గతంలో చెన్నై.. బెంగళూరు.. లక్నో లలోనే పాస్ పోర్ట్ ఆఫీసులు ఉండేవి.. ఉమ్మడి ఏపీ ఉన్నప్పుడు పాస్ పోర్ట్ కావాలంటే చెన్నై వెళ్లాల్సి వచ్చేది.. మన సిటీకి పాస్ పోర్ట్ రీజనల్ ఆఫీస్ వచ్చింది.. సేవ కేంద్రాలను విస్తరిస్తున్నాం.. వీలైనంత వరకు ఈ పాస్ పోర్ట్ ను సంప్రదించండి.. వీలైనంత త్వరగా పాస్ పోర్ట్ ఎంక్వైరీ పూర్తి చేయండని.. లోకల్ పోలీసులను కూడా కోరుతున్నా.." అని వ్యాఖ్యానించారు.

## అర్ధరాత్రి నుండి ఆరోగ్యశ్రీ సేవలు బంద్

- బకాయిలు చెల్లించకపోవడంతో భారంగా ఆసుపత్రుల నిర్వహణ
- అందుకే ఈ నిర్ణయం తీసుకున్నాం : నెట్‌వర్క్ హాస్పిటల్స్ ప్రెసిడెంట్ డాక్టర్ వదిరాజు రాకేష్

తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :

తెలంగాణ రాష్ట్రంలో నేటి అర్ధరాత్రి (సెప్టెంబర్ 16) నుంచి ఆరోగ్యశ్రీ సేవలు పూర్తిగా నిలిచిపోనున్నాయి. నెట్‌వర్క్ హాస్పిటల్స్ ప్రెసిడెంట్ డాక్టర్ వదిరాజు రాకేష్ ఈ విషయాన్ని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 323 ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఈ సేవలు నిలిచిపోనున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ విషయమై డాక్టర్ వదిరాజు రాకేష్ మాట్లాడుతూ.. ప్రైవేట్ ఆసుపత్రులకు ప్రభుత్వం చెల్లించాల్సిన రూ. 1400 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బకాయిలు చెల్లించకపోవడంతో ఆసుపత్రుల నిర్వహణ భారంగా మారిందని, అందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఇక ఆసుపత్రుల ప్రధాన డిమాండ్లు చూస్తే.. ఆసుపత్రులకు సంబంధించిన రూ. 1400 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని, అలాగే ఆరోగ్యశ్రీ సేవల బిల్లులను 40 రోజుల్లోగా చెల్లించాలని కోరారు. అలాగే ముఖ్యంగా ఆరోగ్యశ్రీ కోర్ కమిటీలో వైద్యులను చేర్చాలని.. తద్వారా ఆసుపత్రులు ఎదుర్కొంటున్న సమస్యలపై నేరుగా చర్చించి పరిష్కరించే అవకాశం ఉంటుందని తెలుస్తుంది. ప్రభుత్వం తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోతే, ఆరోగ్యశ్రీ సేవలను పునరుద్ధరించే అవకాశం లేదని డాక్టర్ రాకేష్ తేల్చి చెప్పారు. ఈ పరిణామం వల్ల సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉంది. ప్రభుత్వం దీనిపై ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి.

# ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌కు హైదరాబాద్ అనువైన నగరం

మొదటిపేజీ తరువాయి

అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారడంలో క్రిటికల్ మినరల్స్ కీలక పాత్ర పోషిస్తాయని ఆయన నొక్కి చెప్పారు. అలాగే ప్రధాని మోదీ నాయకత్వంలో గత 10 ఏళ్లుగా గనుల రంగంలో సమూల మార్పులు వచ్చాయని కిషన్ రెడ్డి అన్నారు. చరిత్రలోనే తొలిసారిగా బొగ్గు ఉత్పత్తి, రవాణాలో 1 బిలియన్ టన్నుల లక్ష్యాన్ని చేధించామని తెలిపారు. అలాగే, ఆఫ్ షోర్ మినరల్ బ్లాక్స్, ఎక్స్‌ప్లోరేషన్ లైసెన్స్ బ్లాక్‌లకు సంబంధించి తొలిసారిగా వేలం ప్రక్రియ చేపట్టామని చెప్పారు. ప్రస్తుతం క్రిటికల్ మినరల్స్‌కు సంబంధించి 6వ విడత వేలం ప్రక్రియ ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని.. ఇందులో తెలంగాణతో పాటు పంజాబ్, ఉత్తరాఖండ్, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాలు తొలిసారిగా పాల్గొనడం ఆనందంగా ఉందని ఆయన పేర్కొన్నారు. క్రిటికల్ మినరల్స్‌ను ఉత్పత్తి చేయడానికి, రీసైక్లింగ్‌ను బలోపేతం చేయడానికి రూ. 1500 కోట్లతో ప్రారంభించిన కొత్త పథకానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిందని, దీని వల్ల 70 వేల ఉద్యోగావకాశాలు కలుగుతాయని చెప్పారు. మైన్స్ అండ్ మినరల్స్ చట్టంలో సవరణలు చేయడం వల్ల లిథియం, కోబాల్ట్, నికెల్ వంటి లోతైన ఖనిజాల తవ్వకం సాధ్యమైందని కిషన్ రెడ్డి వివరించారు. విదేశాల్లో మైనింగ్ కార్యకలాపాలు చేపట్టేందుకు నిధుల కోసం నేషనల్ ఎక్స్‌ప్లోరేషన్ ట్రస్ట్‌ను ఉపయోగిస్తున్నామని, ఇప్పటికే కాబిల్ అర్జెంటీనాలో లిథియం బ్లాకులను సొంతం చేసుకుని తవ్వకాలు ప్రారంభించిందని తెలిపారు. జపాన్, పెరూ వంటి దేశాలతో ఖనిజాల వెలికితీతకు సంబంధించి అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంటున్నామని అన్నారు. లాల్ బహదూర్ శాస్త్రి 'జై జవాన్, జై కిసాన్', అటల్ బిహారీ వాజ్‌పేయి 'జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్' నినాదాలను గుర్తుచేస్తూ, ప్రధాని మోదీ 'జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్, జై అనుసంధాన్' నినాదాన్ని ఇచ్చారని కిషన్ రెడ్డి చెప్పారు. ఇది "వికసిత భారత్" సాధించే దిశగా పరిశోధనలు, సృజనాత్మకతకు ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. చంద్రుడి దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టడం, ఒకే మిషన్‌లో 103 ఉపగ్రహాలను ప్రయోగించడం వంటి విజయాలు సాధించామని, ఇలాంటి స్ఫూర్తితోనే సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ కృషి చేయాలని ఆయన కోరారు. చివరగా, 'డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్స్' ప్రారంభించి పదేళ్లు పూర్తైన సందర్భంగా గనుల కార్మికులకు, స్థానికులకు లబ్ధి చేకూర్చాలని, వారి గౌరవం, భద్రత కోసం బొగ్గు గనుల కార్మికులకు రూ. 1 కోటి వరకు బీమా కవరేజ్ అందిస్తున్నామని కిషన్ రెడ్డి తెలియజేశారు.

ప్రజాస్వరం PRAJASWARAM తెలుగు దినపత్రిక
17.09.2025
బుధవారం | హైదరాబాద్
www.prajaswaramdaily.com


# ప్రజాపాలన దినోత్సవానికి సర్వం సిద్ధం

## విచ్చేయనున్న ఇంచార్జీ మంత్రి వివేక్ వెంకటస్వామి
## ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**మెదక్, సెప్టెంబర్ 16 (ప్రజా స్వరం) :**
కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో ప్రజాపాలన దినోత్సవ ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టం చేశారు. మంగళవారం మెదక్ కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవం ఏర్పాట్లను మెదక్ ఆర్డీవో రమాదేవి, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు డీఎస్పీ ప్రసన్నకుమార్, ఇతర అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవాన్ని ముఖ్యఅతిథిగా జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి ముఖ్యఅతిథిగా విచ్చేయనున్నారని పోలీస్ గౌరవ వందనం, పతాకా విష్కరణ గావించి ముఖ్యఅతిథి సందేశం ఉంటుందన్నారు. పోలీస్, రెవిన్యూ, సమన్వయంతో ఎటువంటి లోటు పాట్లు తలెత్తకుండా పగడ్బందీగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.



# అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

- **తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్**
- **సిఐటియు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షురాలు జి. సునీత**

**శామీర్ పేట సెప్టెంబర్ 16(ప్రజాస్వరం) :**
నూతన విద్యావిధానం ఎస్ఈపీ2020 ని రాష్ట్రంలో అమలు స్త్రీ చేయొద్దనీ, అంగన్వాడీల వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్త నిరసనలు చేపట్టిన అంగన్వాడీ టీచర్లపై లాఠీచార్జీ చేసి, అరెస్టులు చేయడాన్ని తెలంగాణ అంగన్వాడి టీచర్స్ మరియు హెల్త్ ఎస్ యూనియన్ సిఐటియు మేడ్చల్ మల్కాజిగిరి కమిటీ తీవ్రంగా ఖండించింది. కొడంగల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి వద్ద నిరసన తెలిపేందుకు వెళ్తున్న అంగన్వాడీ టీచర్లు, సీఐటీయూ రాష్ట్ర నాయకురాలు జయలక్ష్మిపై పోలీసులు లాఠీచార్జీ చేయడం సరైంది కాదని తెలిపింది. అంగనవాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జి. సునీత ఆధ్వర్యంలో మంగళవారం మేడ్చల్ లో నిరసన వ్యక్తం చేశారు. చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెచ్చిన నూతన విద్యా విధానం ఎస్ఈపీ 2020 వల్ల ఐసీడీఎస్ తోపాటు, విద్యా వ్యవస్థకు ప్రమాదకరమైన విధానాన్ని తెలంగాణ ప్రభుత్వం అమలు చేయడానికి పూనుకుంటున్నదని విమర్శించారు. దీని వల్ల పేద ప్రజలతోపాటు, అంగన్వాడీ వర్కర్లు తీవ్రంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విధానాలను రాష్ట్రంలో అమలు చేయొద్దనీ, వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కేంద్రం తెచ్చిన నూతన విద్యా విధానాన్ని రాష్ట్రంలో అమలు చేయొద్దని కోరారు. అంగన్వాడీల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# బిల్లు చెల్లించట్లేదని వ్యక్తి హల్‌చల్

- **కలెక్టర్ చెప్పిన ప్రిన్సిపాల్ స్పందన కరువు**
- **నచ్చజెప్పి కిందికి దింపిన పోలీసులు**

**మెదక్, సెప్టెంబర్ 16 (ప్రజా స్వరం) :**
బిల్లు చెల్లించట్లేదని పాఠశాల భవనం పైకి ఎక్కి హల్చల్ చేసిన సంఘటన మెదక్ పట్టణంలో చోటు చేసుకుంది. మంగళవారం మెదక్ స్టేడియం ఎదురుగా ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఫ్రూట్స్ కాంట్రాక్టర్ పాపన్నపేట శ్రీనివాస్ ఫ్రూట్స్ సరఫరా చేసిన మూడు నెలల బిల్లు ఇవ్వడం లేదని పాఠశాల భవనం ఎక్కి వర్షంలో హల్చల్ చేశాడు. ఫ్రూట్స్ సరఫరా చేస్తుండగా తనకు రోడ్ ప్రమాదం జరిగి హాస్పిటల్ పాలు అయి మధ్యలోనే ఫ్రూట్స్ సరఫరా వదిలేశానని తెలిపాడు కాంట్రాక్టర్ శ్రీనివాస్ వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు తెచ్చి జూన్ లో ఫ్రూట్స్ కోసం 45,000 వేల రూపాయలతో టెండర్ వేశానని కాంట్రాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. టెండర్ వేసిన డబ్బులు,మూడు నెలలు ఫ్రూట్స్ సరఫరా చేసిన బిల్లులు ఇప్పించాలని కోరారు. రోడ్ ప్రమాదం జరిగి తన కుటుంబ రోడ్ మీద పడ్డదాని అవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మూడు నెలల బిల్లులు ఇవ్వాలని ప్రిన్సిపాల్ కు చెప్పిన ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కాంట్రాక్టర్ ను కిందికి దించి మెదక్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ విషయంపై పాఠశాల ప్రిన్సిపల్ పద్మావతిని వివరణ కోరగా మూడు నెలలకు సంబంధించిన బిల్లులు ఈ కుబేర్ యాప్ ద్వారా వారి అకౌంట్లో డబ్బులు పడ్డయని స్పష్టం చేశారు. అలాగే ఈ టెండర్ కి సంబంధించిన డిపాజిట్ డబ్బులు మాత్రం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మార్గదర్శకాల ప్రకారం డిపాజిట్ డబ్బులు తిరిగి ఇవ్వడానికి వీలుండదని చెప్పారు.

# చదువుతోపాటు క్రీడలు ముఖ్యమే

- **జిల్లా ఆర్టిఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి**
- **అట్టహాసంగా ప్రారంభమైన 69 వ ఎస్జిఎఫ్ క్రికెట్ సెలక్షన్స్**



**శామీర్‌పేట, సెప్టెంబర్ 16(ప్రజాస్వరం) :**
ఉమ్మడి శామీర్ పేట్ 69 వ ఎస్జిఎఫ్ జోనల్ స్థాయి క్రికెట్ సెలక్షన్స్ మంగళవారం బొమ్మరాసిపేటలోని శాంతినికేతన్ విద్యాలయ పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఆర్టిఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. శామీర్ పేట్, మూడు చింతలపల్లిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువు తోపాటు క్రీడలు కూడా ఎదుగుదలకు దోహదం చేస్తాయని, కేవలం చదువులకు మాత్రమే ప్రాముఖ్యతనిస్తూ క్రీడలను మొబైల్ ఫోన్లకు పరిమితం చేస్తున్నారని , దీనివల్ల నేటి యువత ఒత్తిడిని తట్టుకోలేక పోతున్నారని ఆయన అన్నారు. ప్రతి పాఠశాల క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. గెలుపోటములు అనేవి సహజమని, ఓటమికి కృంగిపోకుండా విజయం దిశగా పోరాడి గెలుపు తీరాలకు చేరాలని. తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన సూచించారు. ఎస్జిఎఫ్ జోనల్ క్రీడల కార్యదర్శి గుర్రం సత్తిరెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం జిల్లా స్థాయి అండర్ 17 విభాగంలో మొదటి స్థానంలో నిలిచామని అదే వరవడిని కొనసాగిస్తూ ఈ సంవత్సరం కూడా అదే ఫలితం పునరావృత్తం అయ్యేలాగా అండర్ 17, అండర్ 14 విభాగాలలో ప్రతి ఒక్క క్రీడాకారుడు కష్టపడాలని అన్నారు. ఈ సెలక్షన్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను త్వరలో జరగబోయే మేడ్చల్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాంతినికేతన్ విద్యాలయ ప్రిన్సిపల్ దీపక్ రతన్, వ్యాయామ ఉపాధ్యాయులు మదన్ మోహన్ రెడ్డి, నరేష్, రాజశేఖర్, పి నరేష్, క్రికెట్ కోచ్ దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ ఆలయం వద్ద అన్నదానం

**శామీర్ పేట, సెప్టెంబర్ 16 (ప్రజాస్వరం) :**
శామీర్ పేట మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద శామీర్ పేటకు చెందిన పెర్క యాదగిరి (దాబా యాదగిరి), మౌనిక దంపతులు వారి కుటుంబ సభ్యులు అన్నదానం చేపట్టారు. ఎల్లమ్మ తల్లి ఆలయానికి విచ్చేసే భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.



# ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**మూడుచింతలపల్లి, ప్రజాస్వరం :**
ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈరోజు మూడుచింతలపల్లి మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేశవరంలో మండల విద్యాధికారి భాగ్యమణి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మండలం లోని ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది.ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన శ్రీమతి బి రేణుక రెడ్డి గారిని, శ్రీమతి ప్రశాంతి గారిని, జీవనజ్యోతి, సంధ్యారాణిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ఉపాధ్యాయుల సేవల్ని ప్రశంసిస్తూ ఈ సన్మానాల వల్ల వారి యొక్క బాధ్యత మరింత పెరిగిందని గుర్తు చేయడం జరిగింది. సమాజంలో ఉత్తమ పౌరులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ జెడ్పిహెచ్ఎస్ కొల్తూరు నర్సింగ్ రావు, జడ్పిహెచ్ఎస్ లక్ష్మాపూర్ ప్రధానోపాధ్యాయులు శంకర్, జడ్పిహెచ్ఎస్ కేశవాపూర్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, జడ్పిహెచ్ఎస్ మూడు చింతలపల్లి ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారెడ్డి, జడ్పిహెచ్ఎస్ ఉద్దమర్రి ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ పాల్గొన్నారు.




# సేవపక్షం వర్క్‌షాప్‌లో రక్తదానం

**గుమ్మడిదల, సెప్టెంబర్ 16 (ప్రజాస్వరం ) :**
గుమ్మడిదల మండలంలోని మున్సిపల్ కేంద్రంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ చౌక్ ఆవరణంలో రాష్ట్ర భాజపా పార్టీ పిలుపుమేరకు సేవ పక్షం వర్క్ షాప్ లో భాగంగా మంగళవారం రక్తదానం శిబిరాన్ని మండల అధ్యక్షులు కావలి ఐలేష్ ఆధ్వర్యంలో జిల్లా రథసారథి &జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి హాజరై లబ్ధిదారులకు ప్రీమియం వాలంటరీ బ్లడ్ సెంటర్ ఏ యూనిట్ ఆఫ్ తలసాని వెల్ఫేర్ సొసైటీ వారి బ్లడ్ డొనేషన్ సర్టిఫికెట్లను జిల్లా అధ్యక్షురాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాపరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు గోవర్ధన్ రెడ్డి ప్రధాన కార్యదర్శిలు రాజు, రవీందర్ రెడ్డి మాజీ, మహిళా మోర్చా అధ్యక్షురాలు సృజన లక్ష్మి, బీజేవైఎం మండల అధ్యక్షులు అనిల్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు యాదగిరి, మాజీ ప్రధాన కార్యదర్శులు రాఘవరెడ్డి, బుచ్చ గారి రాంరెడ్డి, మండల సీనియర్ నాయకులు జైపాల్ రెడ్డి, పదాధికారుల సీనియర్ నాయకులు ముత్యాలు గౌడ్, సత్యనారాయణ, ఉపాధ్యక్షులు సంజీవ, సాయికుమార్, మైపాల్ రెడ్డి భూత్ అధ్యక్షులు శివరాత్రి రాజు, తాళ్ల నరసింహ రాయి రాజశేఖర్ రెడ్డి, సామల యాదగిరి, కుమ్మరి భాగ్య, కార్యకర్తలు అనిత సబిత నాయక్, బూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# గంగమ్మకు ప్రత్యేక పూజలు

**శామీర్ పేట సెప్టెంబర్ 16(ప్రజాస్వరం) :**
ఇటీవల కురిసిన భారీ వర్షాలకు, ఎగురువ నుండి వస్తున్న వరదలతో పెద్ద చెరువు అలుగులు పారుతుంది. ఇటీవల కురిసిన వర్షాలకు, ఎగువ నుండి వస్తున్న వరదతో చెరువు నిండుకుండలా కనిపించింది. ఈ చెరువు నిండితే చెరువుకు దిగువన ఉన్న గ్రామాలతో పాటు మండలాలు, జిల్లాల వరకు సాగు నీరు పుష్కలంగ అందుతుంది. యాదాద్రి, భువనగిరి జిల్లా వరకు పెద్ద చెరువు నీరు కాలువల ద్వారా పారుతూ పోతుంది. ఈ చెరువు నిండితే సుమారు కొన్ని వేల ఎకరాల పంట సాగు చేసుకునేందుకు రైతులకు అనుకూలంగా ఉంటుంది. ఈ చెరువుతో కొన్ని గ్రామాలకు సాగు, తాగు నీరు అందుతుంది.

**గంగమ్మకు ప్రత్యేక పూజలు**
పెద్ద చెరువు అలుగు పారుతుండడంతో అలియాబాద్ గ్రామ మాజీ సర్పంచ్ లు గుర్క కుమార్ యాదవ్, కంఠం కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం అలియాబాద్ గ్రామం నుండి ఘట్టం కుండను డప్పు చప్పుల్లతో, డీజే సౌండ్, పోతరాజుల వీరంగంతో ఊరేగింపుగా కట్ట మైసమ్మ ఆలయం వరకు ర్యాలీగా తీసుకువెళ్లారు. మొదటగా కట్ట మైసమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చెరువు అలుగు వద్ద గంగమ్మ కు ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామస్తులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా అలియాబాద్ గ్రామం మాజీ సర్పంచ్ కుమార్ యాదవ్ కంఠం కృష్ణారెడ్డిలు మాట్లాడుతూ లోక మాత అయిన కట్ట మైసమ్మ అమ్మవారు దయతో పెద్ద చెరువు అలుగు పారుతుందని తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు చెరువు అలుగు పారుతుందన్నారు. అమ్మవారు కరునించి అలుగు పారడంతో ప్రత్యేక పూజలు చేశామన్నారు. ఈ చెరువు నిండడంతో ప్రతి రైతుకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు గుర్క.కుమార్ యాదవ్, కంఠం కృష్ణారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ప్రభాకరరెడ్డి, సొసైటీ మాజీ డైరెక్టర్ నాగమల్లారెడ్డి, బండి రాంరెడ్డి, ఇప్ప మాధవరెడ్డి, గాదె వెంకటేష్, నిరుడి బాలేష్, ముద్దం దామోదర్ రెడ్డి, కనకాల లింగం, ముద్దం దామోదర్ రెడ్డి, ముద్దం రాజారెడ్డి, కమటం యాదగిరి, తాడేం కుమార్ గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.










# అక్రమ నిర్మాణం సీజ్

## ప్రజాస్వరం కథనానికి స్పందన

## టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీధర్

**శామీర్‌పేట సెప్టెంబర్ 16(ప్రజాస్వరం) :**

తూముకుంట మున్సిపల్ పరిధిలో అనుమతులు లేకుండా నిర్మిస్తున్న షెడ్డును టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీధర్ మంగళవారం సీజ్ చేశారు. తూంకుంటలోని సర్వే నెంబర్ 334లో నిర్మిస్తున్న అక్రమ షెడ్డు నిర్మాణాన్ని పాలు మార్లు నోటీసులు జారీ చేసి పనులు నిలుపుదల చేశారు. అయినా కూడా అధికారుల ఆదేశాలు బేఖాతరు చేస్తూ అట్టి నిర్మాణాన్ని కొనసాగిస్తున్నారు. దీంతో తూంకుంట మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీధర్ తన సిబ్బందితో కలిసి వెళ్ళి షెడ్డును సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎవరైనా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు, కట్టడాలు చేస్తే కట్టిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



ప్రజాస్వరం

అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా..

పట్టించుకోని అధికారులు!



# ముమ్మరంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు



**దౌల్తాబాద్, సెప్టెంబర్ 16( ప్రజా స్వరం):**

పేదవారి ఇంటి కల నేరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు మండలంలో ముమ్మరంగా కొనసాగుతున్నాయి.మండలంలో 311 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులను ఎంపిక చేశారు. ఇళ్లు మంజూరైన లబ్దిదారులు సొంత ఇంటి కల నెరవేరబోతున్నందుకు సంతోషంగా ఇంటి నిర్మాణాలు చేపట్టారు.311 మందిలో 302 మంది లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణ పనులు జోరుగా సాగుతుండగా స్లాబ్ స్థాయిలో 6 ఇండ్లు, గోడల స్థాయిలో 12 ఇండ్లు బేస్మెంట్ స్థాయిలో 72 ఇళ్లు నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇళ్ల నిర్మాణాలు జరుగుతుండగా కొంత మంది లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనలు సడలించాలని కోరుతున్నారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇస్తామన్న రూ.5 లక్షలు ఇచ్చినా సరే కానీ పెద్ద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు సరిపోదని, ఇందిరమ్మ ఇంటికి అదనపు గదులు నిర్మించుకునేందుకు అవకాశం కల్పించాలని లబ్దిదారులు కోరుతున్నారు. పనులు చురుగ్గా సాగుతున్నప్పటికీ లబ్ధిదారుల్లో ఇప్పటి వరకు 90 మంది మాత్రమే రూ. లక్ష చొప్పున బిల్లులు వచ్చినట్టు తెలిపారు.ఇంటి నిర్మాణం జరిగిన వరకు రావాల్సిన బిల్లులు వెంట వెంటనే ఇవ్వాలని కోరారు.త్వరగతిన బిల్లులు ఇస్తే మిగిలిన నిర్మాణ పనులు మరింత వేగవంతం చేస్తామని అంటున్నారు లబ్దిదారులు.

# సేవాపక్షం కార్యక్రమాలను విజయవంతం చేయండి



**మెదక్, సెప్టెంబర్ 16 (ప్రజా స్వరం) :**

మెదక్ జిల్లా బీజేపీ కార్యాలయంలో మంగళవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేశం గౌడ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు జిల్లాలలో సేవా పక్షం సెప్టెంబర్ 17న దేశ ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా అదే విధంగా తెలంగాణ విమోచన దినోత్సవం కావడంతో సెప్టెంబర్ 17 తేదీ నుండి అక్టోబర్ 2 వ వరకు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. యువ మోర్చా ఆధ్వర్యంలో మండల స్థాయి కార్యాలయంలో రక్తదాన శిబిరాలు, చిత్రలేఖనం కార్యక్రమాలు, స్వచ్ఛభారత్ కార్యక్రమాలు, అమ్మ పేరుతో మొక్కలు నాటడం, కుల వృత్తుల వారిని, రిటైర్డర్ అధికారులను సన్మానించడం, ప్రభుత్వ ఆసుపత్రిలో పాఠశాలల్లో పనుల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించాలని నిర్దేశించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శిలు శ్రీనివాస్, ఈర్ల రంజిత్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ గౌడ్, జిల్లా కార్యదర్శులు కల్కి నాగరాజు, బాదే బాలరాజు, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లాల విజయ్, జిల్లా నాయకులు లోకేష్, ఆకుల ప్రభాకర్, పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్, మండల అధ్యక్షులు శ్రీనివాస్, సంతోష్ చారి, మండల ప్రధాన కార్యదర్శులు ఆంజనేయులు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో ఉన్న పెంకుటిల్లు కూలి వృద్ధ దంపతులకు గాయాలు



**దౌల్తాబాద్, సెప్టెంబర్ 16( ప్రజాస్వరం) :**

కొనసాగుతున్న వర్షాల కారణంగా మండల కేంద్రంలో పాత పెంకుటిల్లు ఇల్లు కూలిన ఘటన చోటుచేసుకుంది.ఈ ఘటనలో ఇంట్లో నివసిస్తున్న వృద్ధ దంపతులు గాయపడ్డారు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ అది వేణుగోపాల్ పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు వెంటనే వారిని బయటకు తీసి అంబులెన్స్ సాయంతో గజ్వేల్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.ఎస్సై గంగధర అరుణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం వరుసగా కురుస్తున్న వర్షాల వలన ఇల్లు గోడలు బలహీనపడి తెల్లవారుజామున కూలిపోయాయి.దాంతో ఇంట్లో ఉన్న వృద్ధ దంపతులు శిథిలాల కింద చిక్కుకున్నారు. వారి కేకలు విని మాజీ సర్పంచ్ ఆది వేణుగోపాల్ సంఘటనా స్థలానికి చేరుకుని పోలీసులకు సమాచారం అందించారు.వైద్యులు తెలిపిన ప్రకారం బాధితులకు సాధారణ రక్త గాయాలే ఉన్నాయని ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉందని తెలిపారు. ఇదే సమయంలో అధికారులు వర్షాల ప్రభావంతో బలహీనంగా మారిన పాత ఇళ్ళను గుర్తించి, నివాసులను అప్రమత్తంగా ఉండాలని అధికార యంత్రం ప్రజలకు విజ్ఞప్తి చేశారు.





# మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశాలతోనే మా ఇంటిపై దాడి

- **కాంగ్రెస్ నాయకులతో మా కుటుంబానికి ప్రాణ హాని ఉంది**
- **మంథని ఎస్ఐకి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ ఫిర్యాదు**

**మంథని/పెద్దపల్లి, సెప్టెంబర్16 (ప్రజా స్వరం) :**

మంథని ఎమ్మెల్యే మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంథని సీఐ రాజు సమక్షంలో కాంగ్రెస్ నాయకులు తమ ఇంటిపై దాడికి పూనుకున్నారని మంథని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ మంథని ఎస్ఐకి ఫిర్యాదు చేశారు.కాంగ్రెస్ నాయకులు శశి భూషణ్ కాచే,కొత్త శ్రీనివాస్,అయిలీ ప్రసాద్,కొండ శంకర్,ఓడ్నాల శ్రీనివాస్,మంథని సత్యం,ఆకుల కిరణ్,ముస్కుల సురేందర్ రెడ్డి,కుడుదుల వెంకన్న,ఎరుకల ప్రవీణ్,అరెల్లీ కిరణ్,గంగాధర సమ్మయ్య,పోలు శివ,రావికంటి సతీష్ తో పాటు దాదాపు 100 మంది కాంగ్రెస్ నాయకులు తమ ఇంటిపై దాడికి వచ్చి తన భర్త పుట్ట మధూకర్ ను చంపడానికి ప్రయత్నించారని ఫిర్యాదులో పేర్కొన్నారు.తన భర్త ఇంటి వద్ద లేకపోవడాన్ని తెలుసుకొని దాదాపు ఒక గంట సేపు మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేస్తూ పుట్ట మధు నిన్ను ఎప్పటికైనా చంపుతామని బెదిరించిన్నట్లు పేర్కొన్నారు.ఈ ఘటనతో తమ కుటుంబానికి కాంగ్రెసు నాయకులతో ప్రాణ హాని ఉందని,వారు ఎప్పుడు ఏంచేస్తారో అని భయ భ్రాంతులకు గురి కావాల్సిన పరిస్థితి ఏర్పడిందని,వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకొని ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా చూడాలని ఆమె ఫిర్యాదులో కోరారు.ఆమె వెంట బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.





# దేవుళ్ల పేరుతో బెదిరించి బలవంతపు వసూళ్లు

- **నలుగురిని అదుపులోకి తీసుకున్న శామీర్ పేట పోలీసులు**

**శామీర్ పేట సెప్టెంబర్ 16(ప్రజాస్వరం) :**

చందాల పేరుతో బెదిరించి బలవంతపు వసూళ్లు చేస్తున్న నలుగురు వ్యక్తులను మంగళవారం శామీర్ పేట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఫిర్యాదుదారు శివ సాయి నారాయణ, చంద్రరెడ్డి కాలనీ, తూముకుంటలో మధ్యాహ్నం 12:30 గంటలకు ఇంట్లో ఉన్న సమయంలో నలుగురు వ్యక్తులు ఇంట్లోకి ప్రవేశించారు. ఒకరు ఆయన చేతికి దారం కట్టి, మరొకరు పేరు అడిగి పుస్తకంలో రాశారు. తరువాత వారు తూముకుంటలో దుర్గామాతను పెడుతున్నాము, రూ.20,000 చందా ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. నా దగ్గర లేవు అని చెప్పగా, మేము నీకు దారం కట్టాము, తప్పనిసరిగా ఇవ్వాలి, లేకపోతే వదలము అని బెదిరించి, ఫోన్ పే ద్వారా బలవంతంగా రూ.500 చెల్లింపు చేయించారు.విచారణలో అదే వ్యక్తులు మరో వ్యక్తి వద్ద రూ.2000 డిమాండ్ చేసి, దేవుళ్ల పేరుతో మరికొంతమందిని కూడా బెదిరించి డబ్బులు వసూలు చేసినట్టు బయటపడింది. వారి పేర్లు నాగరాజు, శ్రీనాథ్, లక్ష్మణ్, రాజుగా తెలిసి, వారు బిబినగర్ ప్రాంతానికి చెందినవారని, అసలు ఎటువంటి విగ్రహం పెట్టడమూ లేదని తేలింది. దీంతో బాధితుడు శామీర్ పేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు వెంటనే చర్యలు తీసుకుని నలుగురినీ అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి 4 సెల్‌ఫోన్లు, 2 బైక్‌లు, దారం బిండాలు, స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా శామీర్ పేట ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ మాట్లాడుతూ ఎవరైనా దేవుళ్ల పేరుతో బెదిరించి బలవంతపు వసూళ్లు చేస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. ఇటువంటి వసూళ్లు చేసే వారిపై కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు.

# సంక్షేమ పథకాలపై కళాకారుల ప్రదర్శన



**దౌల్తాబాద్, సెప్టెంబర్ 16 (ప్రజాస్వరం) :**

ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేందుకు సూరంపల్లి గ్రామంలో సాంస్కృతిక సారధి కళాకారులు ఆట పాటలతో ప్రదర్శన ఇచ్చారు. సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి ఆదేశాల మేరకు మండల పరిధిలోని సూరంపల్లి గ్రామంలో మంగళవారం కళాకారులు ఆటాపాటల ద్వారా గ్రామస్తులకు అవగాహన కల్పించారు.సంక్షేమ పథకాలు, పరిసరాల పరిశుభ్రత,డ్రగ్స్ నియంత్రణ,మత్తు పదార్థాల దుష్పరిణామాలు,పిల్లలు చరవాణి (సెల్‌ఫోన్లు) అధికంగా వినియోగం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.అలాగే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు, ప్లాస్టిక్ వినియోగ నిషేధం,వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్న సందేశాన్ని పాటల ద్వారా ప్రజలకు చేరువ చేశారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి కళాకారులు ఆస రామారావు,బిట్ల ఎల్లయ్య,కమ్మరి నర్సయ్య,తుమ్మల ఎల్లయ్య, సూరంపల్లి శేఖర్ తదితరులున్నారు.

# పోలీసులు ప్రజలతో మమేకం కావాలి






- **ఛార్మినార్ జోన్ డిఐజి తఫ్సీర్ ఇక్బాల్**

**వికారాబాద్, సెప్టెంబర్ 16(ప్రజా స్వరం):**

జిల్లాలో ఎక్కడైనా గంజాయి ఉన్నట్లు అనుమానం వస్తే వెంటనే "స్పెషల్ సర్చ్" లు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఛార్మినార్ జోన్ డిఐజి తఫ్సీర్ ఇక్బాల్ తెలిపారు. వార్షిక తనిఖీలలో భాగంగా ఛార్మినార్ జోన్ (జోన్ 5)డిఐజి తఫ్సీర్ ఇక్బాల్ వికారాబాద్ జిల్లాలోని చెంగోముల్ పోలీస్ స్టేషన్‌ను మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్టేషన్ భవనం, పరిసరాలను పూర్తిగా పరిశీలించి, రికార్డులు, కేసుల వివరాలు, మరియు వివిధ రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు చాలా బాగా పని చేస్తున్నారని ప్రశంసించారు. చెంగోముల్ పోలీస్ స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించాలని, కేసులలో కన్విక్షన్ రేటును పెంచాలని ఆదేశించారు. పోలీస్ అధికారులు ప్రజలలో రోడ్డు ప్రమాదాలు, ఆత్మహత్యల నివారణపై అవగాహన పెంచాలని సూచించారు. గ్రామాలలో విలేజ్ పోలీస్ అధికారులను నియమించి, ప్రజలతో మమేకమై సైబర్ క్రైమ్ మరియు గంజాయి వంటి మాదక ద్రవ్యాల నియంత్రణపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా పెట్టుకోవాలని చెప్పారు. గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి ప్రజలు సహకరించాలని కోరారు. ఎక్కడైనా గంజాయి ఉన్నట్లు అనుమానం వస్తే, వెంటనే స్పెషల్ సెర్చ్ ఆపరేషన్లు మరియు నార్కోటిక్స్ డాగ్స్‌తో తనిఖీలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం డిఐజి పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడుతూ, ప్రజలతో మర్యాదగా మరియు స్నేహపూర్వకంగా వ్యవహరించి, వారి సమస్యలను త్వరగా పరిష్కరించాలని సూచించారు. ప్రతి ఫిర్యాదును సకాలంలో స్వీకరించి, బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. యువత భవిష్యత్తును నాశనం చేసే గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన గ్రామాలలో ప్రజలతో మమేకమై, శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా చూడాలని, రౌడీలు, అనుమానితులపై ప్రత్యేక నిఘా పెట్టాలని ఆదేశించారు. సిబ్బందికి ఏవైనా ఇబ్బందులు ఉంటే నేరుగా అధికారులను సంప్రదించవచ్చని, ఉన్నతాధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, పరిగి డిఎస్పి ఎన్. శ్రీనివాస్, పరిగి సిఐ శ్రీనివాస్ రెడ్డి, చెంగోముల్ ఎస్ఐ భరత్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.




## ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానం

**చిన్న శంకరంపేట, సెప్టెంబర్ 16 ( ప్రజాస్వరం ) :**

చిన్న శంకరంపేట మండలం సూరారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ పరిధిలో జిల్లా మరియు మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు సాయి రెడ్డి శాలువా మెమెంటులతో ఘనంగా సన్మానించారు, జిల్లాస్థాయిలో ఎంపికైన మనీష్ రెడ్డి, చంద్రశేఖర్, నవిత, ముగ్గురు ఉపాధ్యాయులతో పాటు మండల స్థాయిలో ఎంపికైన రవి, శ్రీనివాస్, లలిత, రాజు, సంతోష్, ఐదుగురు ఉపాధ్యాయులను ఆయన సన్మానించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవపదమైనదని, గురువు లేని విద్య గుడ్డి వంటిదని అందుకే గురువులకు ఉన్న ప్రాధాన్యత ఇంకెవరికి ఉండదని ఆయన అన్నారు, ఒక వ్యక్తి ఎంత ఉన్నత స్థాయిలో ఉన్న దాని కారణం గురువేనని ఆయన తెలిపారు, సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమని విద్యార్థులను గొప్ప పౌరులుగా తీర్చిదిద్దే ప్రధాన బాధ్యత ఉపాధ్యాయులైన అన్నారు అందుకే గురువు స్థానం గొప్పదని చెప్పారు, ఈ కార్యక్రమంలో దరిపల్లి జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, చందంపేట పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, కాంప్లెక్స్ పరిధిలోని ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు



## ప్రభుత్వ ఆస్తులను రక్షించాలి

- **పార్వతీపురం సబ్ కలెక్టర్‌ను కోరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**మన్యం జిల్లా, సెప్టెంబర్ 17 (ప్రజాస్వరం ) :**

పార్వతీపురం డివిజన్లో గాడి తప్పిన రెవెన్యూ వ్యవస్థను గాడిలో పెట్టాలని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఓబీసీ పార్వతీపురం మన్యం జిల్లా చైర్మన్ వంగల దాలి నాయుడు, ఎస్సీ సెల్ చైర్మన్ కోలా కిరణ్ కుమార్, మండల అధ్యక్షులు తీళ్ల గౌరీ శంకరరావు తదితరులు పార్వతీపురం సబ్ కలెక్టర్ ఆర్. వైశాలితో పార్వతీపురం డివిజన్లోని రెవెన్యూ సమస్యలపై చర్చించారు. వేలాదిమంది భూ సమస్యలతో సతమతమవుతున్నారన్నారు. కార్యాలయాలు చుట్టూ తిరిగిన సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా రైతుల బాధలు వర్ణనాతీతమన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తే అసలైన సమస్యలు దృష్టికి వస్తాయన్నారు. సామాన్యుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మ్యుటేషన్లు మొదలుకొని తారు మారైన సర్వే నెంబర్లు, భూముల సమస్యలు ప్రజలను వేధిస్తున్నాయన్నారు. పార్వతీపురంలో జిరాయితీ భూముల సర్వే నెంబర్లు వేసి ప్రభుత్వ భూములు కబ్జా చేసే విష సంస్కృతి ఉందన్నారు. వీఆర్వో స్థాయి మొదలుకొని తాసిల్దార్ స్థాయి వరకు ప్రజలు సమస్యలతో బాధపడుతున్నారన్నారు. తక్షణమే రెవెన్యూ వ్యవస్థను గాడిలో పెట్టాలన్నారు. పార్వతీపురం పట్టణంతోపాటు డివిజన్లో కోట్లాది రూపాయలు విలువైన చెరువులు, గెడ్డలు తదితర సాగునీటి వనరులు కబ్జాకు గురయ్యాయి అన్నారు. చెరువు పక్కన ఉన్న జిరాయితి పొలం సర్వే నెంబర్ వేసి చెరువులను రిజిస్టర్ చేసుకునే పరిస్థితులు ఉన్నాయన్నారు. పార్వతీపురంలో బిళ్ళబంద, దేవుడి బంద, కామయ్య బంధం, గోపసాగరం, పాత్రుడు కోనేరు, బోటు వారి చెరువు, లక్ష్మణ నాయుడు చెరువు, నెల్లిచెరువు, కోదు బంద, లంకెల చెరువు ఇలా దాదాపు చెరువులన్నీ కబ్జాకు గురయ్యాయి అన్నారు. కొంతమంది ప్రభుత్వ చెరువులు స్థలాల్లో లేఅవుట్లు వేసి విక్రయించారన్నారు. దాదాపు చెరువుల్లో పక్క భవనాలు వెలిశాయన్నారు. వీలైతే ఒకసారి నెల్లిచెరువును పరిశీలించాలన్నారు. సబ్ డివిజన్లో స్మశానాలు సైతం కబ్జాకు గురయ్యాయి అన్నారు. రెవిన్యూ సిబ్బంది, అధికారుల వైఫల్యం వలన సామాన్యులు సతమతమవుతున్నారన్నారు. రెవెన్యూ రికార్డులు తారుమారు చేసిన సంఘటనలు లేకపోలేదు అన్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే ఒకరి భూమి మరొకరి ఖాతాలో చేరిపోతాయాన్నారు. తక్షణమే తగు చర్యలు చేపట్టి ప్రజలకు రెవిన్యూ సమస్యలు లేకుండా చూడాలన్నారు. పట్టణ మెయిన్ రోడ్డులో ప్రవహిస్తున్న వరహాలు గెడ్డ ఆక్రమణలకు గురైందన్నారు. వరహాలు గడ్డపై ఉన్న ఆక్రమణలు తొలగించాలన్నారు. ఈ సందర్భంగా ఆమెకు వినతి పత్రాన్ని అందజేశారు.

# ప్రజలకు విశిష్ట సేవలు అందించాలి

- **పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
- **నిబంధనల ప్రకారం ప్రజలకు సకాలంలో సేవలు అందాలి**
- **గ్రామ పరిపాలనా అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్**

**పెద్దపల్లి, సెప్టెంబర్16 (ప్రజా స్వరం):**





నిస్వార్థంగా పనిచేస్తూ ప్రజలకు విశిష్ట సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.కలెక్టరేట్ లో నూతనంగా నియమించిన గ్రామ పరిపాలన అధికారులకు మంగళవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థను గ్రామ స్థాయిలో బలోపేతం చేసేందుకు ప్రభుత్వం గ్రామాల్లో గ్రామ పరిపాలనా అధికారులను నియమించిందని తెలిపారు. మనం గ్రామాలలో చేసే ప్రతి పని ప్రజలు క్షుణ్ణంగా గమనిస్తారని,ప్రతి పని ఆన్ లైన్ లో నమోదవుతున్నందున ఎటువంటి అవకతవకలకు,నిర్లక్ష్యానికి పాల్పడ్డానికి ఆస్కారం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.గ్రామ పాలన అధికారులు కంప్యూటర్ పరిజ్ఞానం పెంచుకోవాలని,ప్రతి రిపోర్ట్ ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు.భూ సమస్యల పరిష్కార సందర్భంగా క్షేత్రస్థాయి నివేదికలు తప్పని సరిగా నేరుగా వెళ్లి పరిశీలించిన తర్వాత మాత్రమే రాయాలని ఫోన్ ద్వారా సమాచారం సేకరించి రిపోర్టు అందించడానికి వీలు లేదని కలెక్టర్ తెలిపారు.గ్రామ పాలన అధికారులు భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చేపట్టిన నూతన రెవెన్యూ చట్టం భూ భారతి ను పటిష్టంగా అమలు చేసేందుకు బాధ్యతతో పని చేయాలని,ప్రజల భూ సమస్యల పరిష్కారం పట్ల,నిజాయితీ,నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని,ఉత్తమ సేవలతో రెవెన్యూ శాఖకు,జిల్లాకు మంచి పేరు తేవాలని కలెక్టర్ తెలిపారు.రెవెన్యూ శాఖ ప్రభుత్వంలో చాలా కీలకమని ప్రభుత్వ భూముల సంరక్షణ,ప్రైవేటు పట్టా భూముల నిర్వహణ,ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్ల జారి వంటి అనేక కీలక బాధ్యతలు మన వద్ద ఉంటాయని,నిబంధనల ప్రకారం ప్రజలకు మెరుగైన సేవలు సకాలంలో అందించాలని,ఎక్కడ అవకతవకలకు పాల్పడడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.సిటిజన్ చార్ట్ ప్రకారం ప్రజలకు సకాలంలో సేవలు అందేలా చూడాలని,క్షేత్రస్థాయిలో గ్రామ పాలన అధికారులను నిరంతరం పర్యవేక్షిస్తామని అన్నారు.నేడు నియామక పత్రాలు పొందుతున్న అభ్యర్థులు వెంటనే విధులలో చేరాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు గంగయ్య,సురేష్,కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్,నూతన గ్రామ పరిపాలన అధికారులు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతుల యాతన

### పోలీస్ పహారాలో టోకెన్లను అందజేత



**చిన్న శంకరంపేట, సెప్టెంబర్ 16 ( ప్రజాస్వరం ) :**

చిన్న శంకరంపేట మండలం చందంపేట ప్రాథమిక సహకార సంఘానికి యూరియా వచ్చిందన్న సమాచారం తెలుసుకున్న రైతులు తమ కుటుంబ సభ్యులతో తరలివచ్చి యూరియా కోసం బారులు తీరారు, ఒక వ్యక్తికి ఒక సంచి ఇస్తున్నారన్న సమాచారంతో మహిళలు సైతం వచ్చి వరుసలో నిలబడ్డారు, ఇంటి వద్ద పనులను వదులుకొని యూరియా కోసం ఉదయం నుండే పడిగాపులు కాస్తున్నామని రైతులకు సరిపడా యూరియా అందించి రైతులను ఆదుకోవాలని మహిళా రైతులు ఆవేదన వ్యక్తం చేశారు, పంట నాటు వేసి సుమారు నెలరోజులు గడుస్తున్నా యూరియా మందులు వేయకపోవడంతో పంట ఎర్రబారుతుందని సమయానికి యూరియా వేయకపోతే పంట దిగుబడి సరిగ్గా రాదని అధికారులు స్పందించి ఇప్పటికైనా రైతులకు సరిపడా యూరియా అందించాలని రైతుల కోరారు, యూరియా వచ్చిందంటే చాలు మహిళా రైతుల సైతం తరలివస్తున్నారు సరిపడా యూరియా వచ్చేది ఎన్నడు మా కష్టాలు తీరేది ఎప్పుడు అంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు,





# యూరియా కొరత.. తీరని వ్యథ!

**వికారాబాద్, సెప్టెంబర్ 26(ప్రజా స్వరం):**

వికారాబాద్ జిల్లాలో రైతులు తీవ్రమైన యూరియా కొరతను ఎదుర్కొంటున్నారు. జిల్లాలోని 20 మండలాల్లో రైతులు ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో దాదాపు 4లక్షల హెక్టార్లలో పత్తి, కంది, మొక్కజొన్న వంటి మెట్ట పంటలతో పాటు వరి,చెరకు వంటి నీటి పారుదల పంటలు సాగు చేస్తున్నారు. పత్తి పంట గూడ కట్టే దశలో ఉంది. కంది పంట పూత దశకు చేరువలో ఉంది. వరి పంట పిలకలు కట్టే దశ లో ఉంది. దీంతో ఆయా ప్రధాన పంటలు బాగా ఎదగాలంటే యూరియా ఎరువు వేయడం తప్పనిసరి. ఈ ఎరువు వేయకుంటే దిగుబడుల పై తీవ్ర ప్రభావం పడుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. గత 25 రోజులుగా జిల్లాలో యూరియా కొరత ఉంది. రైతు సహకార సంఘాలు, అగ్రో కేంద్రాల్లో, గ్రోమోర్ కేంద్రాల్లో రైతులు యూరియా కోసం బారులు తీరుతున్నారు. ఒక ఎకరానికి కనీసం రెండు బస్తాల యూరియా అవసరమని రైతులు చెబుతున్నారు. జిల్లా లోని సగభాగం పంటలకు యూరియా కొరత ఉంది. డిమాండ్ కు అనుగుణంగా వ్యవసాయ శాఖ అధికారులు యూరియా సరఫరా చేయాలని కోరారు.



# అన్ని పార్టీలకు ప్రతిష్టాత్మకంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్, సిట్టింగ్ సీటును తిరిగి నిలబెట్టుకోవాల్సిందేనన్న కసితో బీఆర్ఎస్ వ్యూహాలకు పదును పెడుతున్నాయి. మరోవైపు ఈసారి రాష్ట్రంలో ఈసారి పాగా వేయాలని ప్లాన్ చేస్తున్న బీజేపీ కూడా దీన్నో టెస్ట్‌గా భావిస్తోందట. అందుకే కాషాయదళం కూడా ప్రత్యేకంగా దృష్టి పెడుతున్నట్టు సమాచారం. ప్రధానంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి టైమ్ దొరికితే చాలు.. జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలో ఏదో ఒక ప్రోగ్రాం పెట్టుకుంటున్నారట. ఆయన హైదరాబాద్‌లో ఉంటే... తప్పకుండా నియోజక వర్గాన్ని విజిట్ చేస్తూ... బస్తీలు, కాలనీల్లో తిరుగుతున్నారు. నియోజక వర్గ సమస్యల మీద ఎప్పటికప్పుడు రియాక్ట్ అవుతూ అలసత్వం ప్రదర్శిస్తున్న అధికారుల మీద కేంద్ర మంత్రి హోదాలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్టు చెప్పుకుంటున్నారు.

కిషన్‌రెడ్డి సిటీలో ఉంటే... సాధారణంగా... తన సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో ఏదో ఒక ప్రోగ్రాం పెట్టుకుంటారు. అయితే ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రతిష్టాత్మకంగా మారడంతో... లోకల్ ఎంపీగా ఈ అసెంబ్లీ సెగ్మెంట్ మీదే ఫోకస్ పెట్టి ఎక్కువ టైం కేటాయిస్తున్నారట. ఈ సీట్లో పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవడం వ్యక్తిగతంగా తనకు కూడా ప్రతిష్టాత్మకం కావడంతో... ఆయన సీరియస్‌గానే తీసుకున్నట్టు కనిపిస్తోందన్న వాదన బలపడుతోంది. ఇప్పటికే జూబ్లీహిల్స్ కోసం మానిటరింగ్ కమిటీని కూడా వేసింది బీజేపీ. బూత్ స్థాయి కమిటీలకు ఇన్చార్జిల నియామకం పూర్తయిపోయింది. ఇతర నియోజక వర్గాలకు చెందిన నేతలకు బాధ్యతలు అప్పగించింది రెగ్యులర్‌గా ఆ కమిటీలతో రివ్యూలు చేస్తున్నారు కిషన్ రెడ్డి. ఆయన సంగతి అలా ఉంటే...

ఇక తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావుకు కూడా ఇది అగ్నిపరీక్షేనంటున్నారు. ఆయన రాష్ట్ర పార్టీ సారధ్య బాధ్యతలు తీసుకున్నాక జరుగుతున్న తొలి ఎన్నిక ఇది. గతంలో తెలంగాణలో జరిగిన ఉప ఎన్నికల్లో సత్తా చాటిన ట్రాక్ రికార్డ్ బీజేపీకి ఉంది. ఇప్పుడు రామచంద్రరావు కూడా ఆ పరంపరను కొనసాగిస్తారా? లేదా అని ఆసక్తిగా చూస్తున్నాయి రాజకీయవర్గాలు. రామచంద్రరావు నాయకత్వంలో ఫస్ట్ ఎలక్షన్ కావడంతో... ఆయన ఎన్నికల వ్యూహం ఎలా ఉంటుందోనన్న ఉత్కంఠ కూడా ఉంది బీజేపీ వర్గాల్లో. ఒక రకంగా ఇది ఆయనకు సవాలేనన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. కొత్త అధ్యక్షుడి సమన్వయ శక్తికి ఇది నిజమైన పరీక్షేనన్న అభిప్రాయం బలపడుతోంది. రామచంద్రరావుది గోల్డెన్ హ్యాండా లేక మరోటా అన్నది కూడా ఈ ఉప ఎన్నికతో తేలిపోతుందన్న చర్చ సైతం ఉంది బీజేపీ సర్కిల్స్‌లో. స్థానిక సంస్థల ఎన్నికలు తనకి సవాల్ అని ఇప్పటికే ప్రకటించారాయన. మరి గ్రేటర్ హైదరాబాద్‌లో బలం ఉన్న పార్టీకి స్టేట్ ప్రెసిడెంట్‌గా రామచంద్రరావు వ్యూహాలవైపు ఆసక్తిగా చూస్తున్నాయి రాజకీయవర్గాలు. మొత్తం మీద జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక బీజేపీలోని ఇద్దరు ముఖ్యులకు అగ్ని పరీక్షేనన్న అభిప్రాయం బలపడుతోంది.



# దుద్దిల్ల కుటుంబం పై పుట్ట మధు చేసిన వాఖ్యలు సరైనవి కాదు

- మంథని లో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ఇంటిని ముట్టడించిన కాంగ్రెస్ నాయకులు.
- శ్రీధర్ బాబుపై విమర్శలు చేస్తే ప్రజలే తగిన గుణపాఠం చెప్తరు.
- శ్రీపాద విగ్రహానికి పాలాభిషేకం చేసిన నాయకులు.
- రసవత్తరంగా మారిన మంథని రాజకీయం.

మంథని/పెద్దపల్లి,సెప్టెంబర్16 (ప్రజా స్వరం):

రాజకీయ విద్య నేర్పిన దుద్దిల్ల కుటుంబం మాజీ స్పీకర్ శ్రీపాద రావు,రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు లపై మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ విమర్శలు చేయడం దిగాజారుడు తననానికి నిదర్శనమని ఇలాంటి ఆరోపణలు చేయడం సిగ్గుచేటని మంథని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. పెంచికల్ పేట అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో పుట్ట మధు చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మంథని లోని కాంగ్రెస్ శ్రేణులు పుట్ట మధుకర్ ఇంటిని ముట్టడించారు. అతని ఇంటి ముందు కూర్చొని నిరసన తెలుపుతూ ధర్నాకు దిగారు.దుద్దిల్ల కుటుంబం వల్ల ఎమ్మెల్యే స్థాయికి ఎదిగిన పుట్ట మధుకర్ దుద్దిల్ల కుటుంబం పై ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుతున్నారని అన్నారు.మంథని నియోజకవర్గానికి దుద్దిల్ల కుటుంబం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నాడని పుట్ట మధు మతి భ్రమించి మాట్లాడుతున్నాడని అన్నారు. ఇలాంటి మతిభ్రమించిన మాటలు మాట్లాడితే రాబోయే రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని అన్నారు.అనంతరం మంథని లోని శ్రీపాద రావు విగ్రహానికి కాంగ్రెస్ శ్రేణులు పాలాభిషేకం చేశారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఐలి ప్రసాద్,మార్కెట్ కమిటి చైర్మన్ కుడుదుల వెంకన్న,సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్,మాజీ ఎంపీపీ కొండ శంకర్, కమాన్ పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు,ముత్తారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ,ముస్కుల సురేందర్ రెడ్డి,సత్యం లతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# పాల ప్యాకెట్లకే పైసల్లేవు

మొదటిపేజీ తరువాయి

తెస్తాం సార్. రూ.200, రూ.500తో పూట గడవడమే కష్టంగా ఉంది. ఒక్కడు బాగుపడితే కుటుంబాన్ని చూసుకుంటాడని ఆశలు పెట్టుకుంటే డబ్బులు ఇచ్చారని చెప్పడం సరికాదు. ఇప్పటికే రెండుసార్లు పరీక్షలు రద్దు చేశారు. మూడోసారి పిల్లల భవిష్యత్తు నాశనం చేస్తారా ? వాళ్ల ఏజ్ అయిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

**పండుగలకు ఇంటికి రాకుండా ప్రిపేర్ అయ్యాడు..**

గ్రూప్ 1 57 ర్యాంకర్ ఉదయ్ కిరణ్ తల్లి లలిత మీడియాతో మాట్లాడుతూ.. మారుమూల పల్లె నుంచి వచ్చిన వాళ్లం. అతికష్టమ్మీద పిల్లలను తెలుగు మీడియం నుంచి ఇంగ్లీష్ మీడియం చదువులు చెప్పించాం. గత మూడేళ్లుగా దసరా పండుగలకు మా అబ్బాయి ఇంటికి కూడా రాకుండా ప్రిపేర్ అయ్యాడు. కోచింగ్ సెంటర్లో ఉండి ఎంతో పట్టుదలతో చదివి గ్రూప్ 1 ర్యాంక్ సాధించాడు. గతంలో పరీక్షలు నిర్వహించి రద్దు చేసినా, మానసికంగా సిద్ధమై మళ్లీ ఉద్యోగం సాధించాడు. ప్రతిసారి జాబ్స్ ఫలితాలపై దుష్ప్రచారం జరుగుతోంది. ప్రిలిమ్స్, మెయిన్స్ ఫలితాల తరువాత సైలెంట్‌గా ఉన్న వాళ్లు ఇప్పుడు గ్రూప్ 1 పోస్టులకు ఎంపికైన తరువాత అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఆరోపణలు చేస్తున్నారు. కష్టపడి చదివించారు. ఈ బాబును చూసి నేర్చుకోవాలి అని స్థానికంగా చెబుతుంటారు. జాబ్ తెచ్చుకుని కుర్చీలో కూర్చోక ముందే ఉద్యోగాన్ని లాగేసుకుంటున్నారు. మళ్లీ పరీక్సలు నిర్వహించడం అంటే కింద పడిన అన్నాన్ని మళ్లీ తీసుకుని తినడమే. మళ్లీ ఎగ్జామ్ రాస్తే ఎంపికైనా అది కరెక్ట్ అన్న నమ్మకం ఎవరికైనా ఉంటుందా. రూ.3 కోట్లు ఇచ్చారని ఆరోపిస్తున్నారు. కనీసం రూ.30 లక్షల బ్యాంక్ బ్యాలెన్స్ ఉన్నవాళ్లు, అంత డబ్బు చూసిన వాళ్లు ఇక్కడ లేరు. ర్యాంక్ తెచ్చుకుని మా బాబు రోడ్డున పడినట్లుగా పరిస్థితి ఉంది. మరో ర్యాంకర్ తల్లి మాట్లాడుతూ.. ఫలితాలు వచ్చి జాబ్ ఎక్కకముందే గ్రూప్ 1 ర్యాంకర్లపై అసత్యాలు ప్రచారం చేయడం సరికాదు. కోచింగ్ లేకుండా బుక్స్ చదివి జాబ్ తెచ్చుకున్న వారిని డబ్బులతో జాబ్ కొన్నారని ఆరోపించడం ఎంతవరకు సమంజసం. ప్రభుత్వం నిష్పక్షపాతంగా వ్యవహరించి తల్లిదండ్రుల ఆవేదనను అర్థం చేసుకోవాలన్నారు.కోదాడ పక్కన పల్లెటూరు నుంచి ర్యాంకర్ తల్లి సీత కన్నీళ్లు పెట్టుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలకు పంపి పిల్లల్ని చదివించాను. నా కూతురు కష్టపడి చదివి జాబ్ తెచ్చుకుంటే రూ.3 కోట్లు ఆరోపణలతో జీవితాలు నాశనం చేస్తున్నారు. మాకు ఎవరూ పెద్దలు తెలవదు, రికమండేషన్లు చేయలేం. ప్రభుత్వం మాకు న్యాయం చేయాలని కోరారు. మరో ర్యాంకర్ తల్లి మాట్లాడుతూ.. కష్టపడి గ్రూప్ 1 ర్యాంక్ తెచ్చుకుంటే అవినీతి ఆరోపణలు చేస్తున్నారు. చదువుకున్న రాజకీయ నాయకులు కూడా చదువుకోని వాళ్ల లాగ మాట్లాడుతున్నారు. పిల్లల భవిష్యత్ ఏమవుతుందని తల్లిదండ్రులు ఎంతో ఆందోళన చెందుతున్నారు. జాబ్ సాధించిన వాళ్లను తప్పు చేసినవాళ్లుగా చిత్రీకరిస్తున్నారు.

# గిరిజన గ్రామాలకు మౌళిక వసతులు కల్పించాలి

- సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కొల్లి సాంబమూర్తి రాష్ట్ర ప్రభుత్వానికి విన్నపం

మన్యం జిల్లా : సెప్టెంబర్ 17 (ప్రజాస్వరం)

కొమరాడ మండల కేంద్రంలో ఈరోజు అనగా మంగళవారం రే బ్బ వనధార గ్రామస్తులతో కలిసి పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కొల్లి సాంబమూర్తి మాట్లాడుతూ కొమరాడ మండలం సాలపదం పంచాయతీ కి చెందిన అటు ఒరిస్సా ఇటు ఆంధ్ర సరిహద్దు గిరిజన గ్రామాలైన రెబ్బ వనధార గ్రామాలకు స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు దాటిన పూర్తిస్థాయిలో రహదారి సౌకర్యం లేకపోవడంతో విద్య వైద్యం పూర్తిస్థాయిలో అందని పరిస్థితి ఉందని ఇలాంటి సందర్భంలో అధికారంలో ఉన్నప్పుడు ఐదు సంవత్సరాలు కాలంగా రోడ్డు వేయికపోగా మొన్న జరిగే ఎన్నికల ముందు వైఎస్ఆర్ పార్టీ పార్వతిపురం మన్యం జిల్లా అధికారి ప్రతినిధి పరీక్షిత్ రాజుగారు వచ్చి స్వయాన ఆ గ్రామాలకు వెళ్లి ఈసారి మేము గెలిస్తే తప్పనిసరిగా రోడ్లు వేస్తామని చెప్పడం జరిగిందని ఇలాంటి సందర్భంలో ఈరోజు కూటమి ప్రభుత్వంలో అటు పాలకులు ఇటు వెంటనే అధికారులు స్పందించి ఈ రెండు గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించి విద్య వైద్యం పూర్తిస్థాయిలో అందే విధంగా చర్యలు తీసుకోవాలని అలాగే ఈ రెండు గ్రామాలకి వర్షాకాలంలో తప్ప వేసవి కాలంలో మంచినీటి ఎద్దడి తీవ్రంగా ఉంది కాబట్టి మంచినీటి సౌకర్యం కూడా కల్పించి అన్ని విధాలుగా ఈ రెండు గ్రామాలకు భరోసా కల్పించాలని ఈ విషయాన్ని పార్వతిపురం మన్యం జిల్లా ఐటీడీఏ పీవో కి కూడా త్వరలో తెలియజేస్తామని ఈ సందర్భంగా అధికారులకి విన్నవించుకుంటున్నాము ఈ కార్యక్రమంలో నగేష్ మహేష్ మైళ్ళు పాల్గొన్నారు









# ఇందిరమ్మ ఇండ్లు రాలేదని వాటర్ ట్యాంక్ ఎక్కిన భాధితులు

ముత్తారం/పెద్దపల్లి,(ప్రజా స్వరం):

ఇందిరమ్మ ఇండ్ల లిస్టులో తమ పేరు లేదని ఆవేదన చెందిన కొంతమంది మహిళలు,యువకులు వాటర్ ట్యాంకు ఎక్కి నిరసన తెలిపిన ఘటన పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామంలో చోటుచేసుకుంది.ఇందిరమ్మ ఇళ్ల మొదటి లిస్టులో తమ పేరు ఉందని,చివరిగా వచ్చిన లిస్టులో తమ పేరు ఎందుకు లేదని అధికారులను ప్రశ్నించారు.మొన్న సోమవారం జిల్లా కలెక్టరేట్ లో జరిగిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు గ్రామస్తులు తెలిపారు.మాకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలంటూ 11మంది గ్రామస్తులు అడవి శ్రీరాంపూర్ గ్రామంలో ఉన్న వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. మొదటి లిస్టులో పేర్లు వచ్చి చివరి లిస్టులో పేర్లను ఎందుకు తొలగించారో అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కొంతమంది నాయకులు తమకు అనుకూలంగా ఉన్న వారికే ఇండ్లను మంజూరు చేశారని నిరుపేదలం అయినా మేము చేసిన తప్పేంటో చెప్పాలని ఆగ్రహం వ్యక్తం చేశారు.మా పేర్లను తొలగించడానికి కారకులు ఎవరో తెలువాలని అర్హులైన మా పేర్లను ఎందుకో డిలీట్ చేశారో చెప్పాలని ఆగ్రహం వ్యక్తం చేశారు.మాకు ఇండ్లు వచ్చే వరకు ఈ ఆందోళన ఆగదని తేల్చి చెప్పారు.ఈ విషయం తెలుసుకున్న గోదావరిఖని ఏసిపి రమేష్ అక్కడికి చేరుకొని అధికారులతో మాట్లాడిస్తానని నచ్చజెప్పి వారిని కిందికి దిగేలా చేశారు.

**అర్హులను గుర్తించి తదుపరి విడతలో మంజూరు చేస్తాం : సురేష్ ఎంపిడిఓ ముత్తారం.**

ఈ విషయంపై స్థానిక ముత్తారం ఎంపీడీవో సురేష్ ను వివరణ అడగగా వీరిలో కొంతమందికి గత ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని వారికి ఇప్పుడు మంజూరు చేయలేమని తెలిపారు.గ్రామంలో సర్వే చేసి నిజమైనా అర్హులు ఉంటే గుర్తించి మళ్ళీ వచ్చే విడతలో మంజూరు చేసేలా పై అధికారులకు నివేదిక పంపిస్తామని అన్నారు.

# అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేయడం తప్పా!

- ప్రజల కోసం ప్రాణాలు ఇవ్వడానికైనా సిద్దమే
- 24గంటలు గడువక ముందే ఇంటిపై దాడి చేయించిన మంత్రి శ్రీధర్ బాబు.
- బీసీ ఎస్సీ ఎస్టీ మహనీయుల విగ్రహలను ఎమ్మెల్యే ఎందుకు ముట్టుకోడని అడగండి.
- దాడులు పునరావృతం అయితే ప్రజలే మిమ్మల్ని తరమికొడుతరు.
- మంథని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ.



మంథని/పెద్దపల్లి,సెప్టెంబర్16(ప్రజా స్వరం):

కమాన్‌పూర్ మండలం పెంచికల్‌పేట గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ చేసిన తప్పా అని మంథని మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజ ప్రశ్నించారు.మంగళవారం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఇంటిపై కాంగ్రెస్ నాయకులు చేసిన దాడిని ఆమె తీవ్రంగా ఖండిస్తూ మీడియాతో మాట్లాడారు.నియోజకవర్గంలో మంథని ఎమ్మెల్యే కేవలం తనతండ్రి శ్రీపాదరావు విగ్రహాలు మాత్రమే పెట్టుకుంటామని,ఇంటింటికి తన తండ్రి విగ్రహాలు ఇస్తామంటామని ఇంకా ఎవరి విగ్రహాలు ఉండవద్దనే ఆలోచనతో తమ ఇంటిపై కార్యకర్తలను పురమాయించి దాడి చేయించాడని ఆమె ఆరోపించారు.అధికారంలోకి వచ్చిన రెండేళ్లు గడవక ముందే ఇంతలా దాడికి పాల్పడితే మరో రెండేళ్లు ఎలా గట్టెక్కుతుందని మనం చూడాల్సిన పరిస్థితులు ఇక్కడ నెలకొన్నాయని అన్నారు.ఏసీపీ,సీఐలు దగ్గరుండి మరీ దాడి చేయించారని,అంబేద్కర్ విగ్రహం అవిష్కరించి 24గంటలు గడువకముందే మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఇంటిపై దాడికి దిగడం ఎంత అరాచకమో ప్రజలు ఆలోచన చేయాలన్నారు.తాము బ్రతికినా చచ్చినా ఇక్కడే ఉంటామని,శ్రీధర్‌బాబు చంపినా ఇక్కడే చచ్చిపోతామని,మంథని ప్రజలకు సేవ చేయడం కోసమే నిరంతరం బార్యాభర్తలం కృషి చేస్తామన్నారు.రైతులు ఒకవైపు యూరియా కోసం అల్లాడతుంటే వారి కష్టాలు తీర్చాల్సిన అధికార పార్టీ నాయకులు ఇలా దాడులకు దిగడం అమానుషమన్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో అనేక విగ్రహాలను ఆవిష్కరించామని,ఏ ఒక్క విగ్రహాన్ని శ్రీధర్‌బాబు ముట్టుకోడని,బహుజనులంటే ముట్టుడా అని ఆమె ప్రశ్నించారు.దాడులకు దిగడం కాదు దమ్ముంటే మేము పెట్టిన పీవీ,చాకలి ఐలమ్మ,జగ్జీవన్‌రాం,గుండా నాగరాజు విగ్రహాలకు పూలదండలు మంత్రి తో వేయించాలన్నారు.బహుజనులంతా అన్ని విగ్రహాలను ముట్టుకోవాలని పోరాటం చేయాలని ఆమె హితవుపలికారు.మా సారు వాళ్ల నాన్నను అన్నాడు మేము ఊరుకోమని అంటున్న నాయకుల నాన్నను ఏమీ అనలేదు కదా అని ఆమె ప్రశ్నించారు.ప్రజలకు ఇచ్చిన 420 హామీలను అమలు చేయాలనే ఆలోచన చేయాలే తప్ప ఇలా మహనీయుల విగ్రహాలను ఆవిష్కరిస్తే దాడులకు పాల్పడటం సరికాదన్నారు.ఇలాంటి దాడులు పునరావృతం అయితే ప్రజలే మిమ్మల్ని తరిమికొడుతారని ఆమె ఈసందర్భంగా స్పష్టం చేశారు.

# సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**చిన్న శంకరం పేట, సెప్టెంబర్ 16, (ప్రజాస్వరం)**

గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందని ప్రతి గ్రామంలో సిసి రోడ్ల ఏర్పాటుకు నిధులు కేటాయించడం జరుగుతుందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ అన్నారు, చిన్న శంకరంపేట మండలం కామారం గ్రామంలో 15 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే సీసీ రోడ్డు పనులను మాజీ సర్పంచ్ గడిల సుధాకర్ ఆధ్వర్యంలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు భూమి పూజ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందని మెదక్ నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి పరచడం జరుగుతుందని ఎక్కడ ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తేవాలని అన్నారు, నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి నిధులు కేటాయించి సిసి రోడ్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, గత పది సంవత్సరాలలో జరగని అభివృద్ధి కేవలం సుమారు రెండు సంవత్సరాలని చేసి చూపించడం, ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం నియోజకవర్గం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో కామారం మాజీ సర్పంచ్ సుధాకర్, మాజీ ఎంపీపీ పాండరీ గౌడ్, శ్రీమాన్ రెడ్డి, యాదవరావు, రాజు రెడ్డి,పోతరాజు జనార్ధన్, గోపాల్ రెడ్డి,బిక్షపతి, రాజాసింగ్, అశోక్ నాయక్, తదితరులు పాల్గొన్నారు,





# సమస్యల పరిష్కారం కోసమే గ్రామాలలో పర్యటన

- **ఏ సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురండి మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్**

**చిన్న శంకరంపేట, సెప్టెంబర్ 16( ప్రజాస్వరం)**

గ్రామాలలో సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించడం కోసమే గ్రామాలలో పర్యటించడం జరుగుతుందని, ఏ సమస్యలు ఉన్న తమ దృష్టికి తేవాలని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ తెలిపారు, ఓవైపు వర్షం మరోవైపు సమస్యలు గ్రామంలో పర్యటించి వర్షాన్ని సైతం లెక్కచేయకుండా గ్రామస్తులతో మాట్లాడి మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ రోహిత్ గ్రామ సమస్యలను తెలుసుకున్నారు,చిన్న శంకరం పేట మండలం కామారం తండా, గ్రామాంలో ఉన్న సమస్యలను తెలుసుకునేందుకు మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ పర్యటించారు కామారం తండాలో త్రాగునీరు, విద్యుత్తు, రోడ్లు, తోపాటు కమ్యూనిటీ హాలు, గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి నిధులు కావాలని గ్రామంలో ఉన్న సమస్యలను తండా వాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయారు, పనులకు మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ శంకుస్థాపన చేశారు, ఈ సందర్భంగా రాజిరెడ్డి, మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ లు మాట్లాడుతూ పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఒక్క పేదవాడికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు కానీ రేషన్ కార్డులు కానీ అందివ్వలేదని దోచుకోవడం దాచుకోవడం తప్ప వారు ఎలాంటి అభివృద్ధి చేయలేరని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మెదక్ నియోజకవర్గానికి తీసుకువచ్చి ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టి నిధులు మంజూరు చేయించుకోవడం జరిగిందని ఏడుపాయల దుర్గామాత దేవాలయ అభివృద్ధి కోసం అదేవిధంగా మెదక్ చర్చి అభివృద్ధి కోసం నిధులు కేటాయించి నియోజకవర్గంలో పర్యటించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందని, ప్రతి పేదవాడు ధనికులతో సమానం తినాలని ఉద్దేశంతో సన్న బియ్యం పథకం ప్రవేశపెట్టి ప్రతి ఒక్కరికి సన్నబియ్యం అందజేయడం జరుగుతుందని, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరదలతో నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు మంత్రులు, ముఖ్యమంత్రితో మాట్లాడి రైతులను ఆదుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు, మెదక్ నియోజకవర్గం లో ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఉద్దేశంతో 200 కోట్ల రూపాయల నిధులతో సుమారు 25 ఎకరాల స్థలంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మించడం జరుగుతుందని ఆయన సూచించారు, రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేయడం జరిగిందని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరిగిందని, మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సాన సత్యనారాయణ, మాజీ ఎంపీపీ పాండరి గౌడ్, శ్రీమాన్ రెడ్డి, మంగ్యా నాయక్,రాజు రెడ్డి, యాదవరావు, పోతరాజు జనార్ధన్ గోపాల్ రెడ్డి,గడిల సుధాకర్, మోహన్ నాయక్, తిగుళ్ల బిక్షపతి, అశోక్ నాయక్ రాజాసింగ్, తౌరియా నాయక్,రాజ్ కుమార్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు,



# ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

**పరిగి, సెప్టెంబర్ 16(ప్రజా స్వరం):**

పరిగి పట్టణంలోని ఎస్.వి గార్డెన్ లో మంగళ ఆర్ పరిగి మండల ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరిగి ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి హాజరై ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించారు.స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఉపాధ్యాయులను సన్మానించి,అవార్డులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల చేతుల్లోనే భావి భారత పౌరుల జీవితాలు ఉన్నాయని, వారు అంకితభావంతో విధులు నిర్వహించి నియోజకవర్గానికి మంచి పేరు తీసుకు రావాలని కోరారు.



# మహిళల ఆరోగ్యం పై అవగాహన కల్పించేందుకు ప్రతి రోజు ప్రత్యేక క్యాంపులు

- **పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.**
- **స్వస్త్ నారీ,సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం పై అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్.**

**పెద్దపల్లి,సెప్టెంబర్16(ప్రజా స్వరం):**

మహిళల ఆరోగ్యం పై అవగాహన కల్పించేందుకు ప్రతి రోజూ ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ అరుణ శ్రీ తో కలిసి స్వస్త్ నారీ,సశక్తి అభియాన్ కార్యక్రమం పై అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ వైద్య,కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 17నుంచి అక్టోబర్ 2 వరకు స్వస్త్ నారీ,సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం మన జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.మహిళల ఆరోగ్యం పై అవగాహన కల్పించేందుకు ప్రతి రోజూ ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలని,విద్యాశాఖ అధికారి,సంక్షేమ శాఖ అధికారి,ఇంటర్మీడియట్ అధికారుల సహకారంతో ఎస్సి,ఎస్టి,బీసీ,మైనారిటీ గురుకులలోని బాలికలందరికీ

స్పెషల్ క్యాంప్ ఏర్పాటు చేసి వైద్యుల ద్వారా అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.హైపర్ టెన్షన్,డయాబెటిస్, బ్రెస్ట్ క్యాన్సర్,సర్వికల్ క్యాన్సర్,ఓరల్ క్యాన్సర్,అనేమియా,టీబీ వంటి వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరుగుతాయని అన్నారు.గైనకాలజిస్ట్,ఐ స్పెషలిస్ట్,ఇయర్స్ స్పెషలిస్ట్,డేర్మటాలజిస్ట్,డెంటల్ సర్జన్ వంటి ప్రత్యేక వైద్యుల సేవలను వినియోగించుకోవాలని అన్నారు.జిల్లాలోని ప్రతి గర్భిణీ మహిళ 100 శాతం ఏ.ఎన్.సి చెకప్ చేయించుకునేలా చూడాలని,పిల్లలకు అవసరమైన ఇమ్యునైజేషన్ డోసులు సకాలంలో అందించాలని అన్నారు. మహిళలకు వ్యక్తిగత పరిశుభ్రత,పౌష్టికాహారం పై అవగాహన కల్పించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ,డిపిఓ వీరబు చ్చయ్య,జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి,జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్,ప్రోగ్రాం ఆఫీసర్లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వామ్మో.. పులి వచ్చిందీ!

- **నాగులపల్లిలో పులి పాదముద్రలు.. ?**
- **భయాందోళనకు గురవుతున్న పరిసర ప్రాంతాల ప్రజలు**

**తాండూరు, సెప్టెంబర్ 16(ప్రజా స్వరం):**

వామ్మో.. పులి ఒచ్చినట్లే ఉంది అంటూ వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం పెద్దేముల్ మండలం నాగులపల్లి గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. మంగళవారం గ్రామ పరిసర ప్రాంతాల్లో అడవి జంతువు సంచరించినట్లు పాద ముద్రలను గుర్తించారు. ఇవి పులి కాలి ముద్రలుగానే ఉన్నాయని వారు చెబుతున్నారు. ఐతే సమాచారం అందుకున్న అటవీ శాఖ అధికారులు పాద ముద్రలు పరిశీలించారు.జంతువు ఎటు వెళ్లిందో అటవీశాఖ అధికారులు గుర్తించారు.

# దేశ రాజకీయాల్లో ఎన్టీఆర్ ఒక సంచలనం

- **1984 ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమంలో కీలక ఘట్టం**
- **దేశానికి సంక్షేమం పరిచయం చేసిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్**
- **తెలుగు వైభవం ఎన్టీఆర్**
- **ఎన్టీఆర్ స్ఫూర్తితో స్వర్ణాంధ్ర కల సాకారం చేస్తాం**
- **ఎన్టీఆర్ మొబైల్ యాప్ ఆవిష్కరించిన ముఖ్యమంత్రి**

**విజయవాడ,సెప్టెంబర్ 16, ప్రజాస్వరం:**



తెలుగుదేశం ప్రభుత్వాలు తీసుకొచ్చిన ప్రతి పాలసీ దేశానికే ఆదర్శంగా నిలిచాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అమరావతిలో తెలుగు వైభవం పేరుతో ఎన్టీఆర్ స్మృతి వనం ఏర్పాటు చేస్తామని, ఎన్టీఆర్ స్ఫూర్తితో స్వర్ణాంధ్ర కల సాకారం చేస్తామని, పేదరికం లేని సమాజం సాధిస్తామని స్పష్టం చేశారు. విజయవాడ పోరంకిలో నిర్వహించిన సజీవ చరిత్ర 1984 ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమం పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ ఈ పుస్తకాన్ని రూపొందించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.."సజీవ చరిత్ర పుస్తకం 40 ఏళ్లు వెనక్కు తీసుకెళ్లింది. ఆనాటి జ్ఞాపకాలన్నీ వరుసగా గుర్తుకొస్తున్నాయి. దేశ రాజకీయాల్లో 1983 ఒక సంచలనం. ఒక ప్రాంతీయ పార్టీ పెట్టి దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన యుగపురుషుడు నందమూరి తారక రామారావు. 1984లో జరిగిన ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమం కూడా ఎప్పటికీ సజీవంగానే ఉంటుంది. నాటి కాంగ్రెస్ నాయకులు, ఢిల్లీ పెద్దలు తెరవెనుక కుట్రలకు తెర తీశారు. ప్రజాస్వామ్యయుతంగా ముఖ్యమంత్రి అయిన వ్యక్తిని 20 నెలలకే ఇంటికి పంపించాలని చూశారు. గుండె ఆపరేషన్ కోసం ఎన్టీఆర్ అమెరికా వెళ్లి తిరిగి వచ్చిన రోజే కుట్రకు తెర తీశారు." అని సీఎం చంద్రబాబు అన్నారు.



## క్రైస్తవులు ఐక్యంగా ఉండి అభివృద్ధి చెందాలి

- క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ కొక్కడన్.




**వనపర్తి ప్రతినిధి సెప్టెంబర్ 16(ప్రజాస్వరం):** క్రైస్తవులందరూ ఐక్యతగా ఉండి సమాజంలో తమ అభివృద్ధిని సాధించుకోవాలని తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ కొక్కడన్ సూచించారు. మంగళవారం ఆయన వనపర్తి జిల్లాను సందర్శించారు. జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐ.డి. ఒ.సి సమావేశ మందిరంలో జిల్లాలోని పాస్టర్లు, క్రిస్టియన్ మత పెద్దలతో నిర్వహించిన సమావేశానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి పాల్గొన్నారు. జిల్లాలో క్రిస్టియన్ మతస్తులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదుర్కొంటున్న సమస్యలు, వాటిని పరిష్కరించుకునే అంశాల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ దీపక్ జాన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సెక్యులర్ ప్రభుత్వం నడుస్తుందని, అన్ని కులాలను సమానంగా ఆదరిస్తూ, అన్నీ కులాలు, మతాల అభివృద్ధికి కృషి చేస్తున్నందున జిల్లాలోని క్రైస్తవ సోదరులు అందరూ సమిష్టిగా ఐక్యమత్యంగా ఉండి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అందిస్తున్న అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను క్రైస్తవులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్రైస్తవులకు వెంకటాపూర్ గ్రామంలో చర్చి నిర్మాణానికి అనుమతి ఇవ్వడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అక్కడ ప్రార్థనా స్థలం నిర్మించుకోవడానికి అనుమతులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. జిల్లాలోని మండలాలు, గ్రామాల్లో క్రైస్తవుల సమాధులకు స్థలం కేటాయించాలని కలెక్టర్ ను కోరారు. అదేవిధంగా ప్రభుత్వ పరంగా క్రైస్తవులకు అందాల్సిన అన్ని అభివృద్ధి, సంక్షేమ ఫలాలు పారదర్శకంగా అందే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ క్రైస్తవులకు బి.సి.(సి) కుల ధృవీకరణ పత్రం జారీ విషయంలో సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. క్రైస్తవులకు వనపర్తి పట్టణంలో ఇప్పటికే సమాధుల కొరకు 2 ఎకరాల స్థలం కేటాయించడం జరిగిందని దానికి ప్రహరీ నిర్మించుకునేందుకు రూ.30 లక్షల నిధులు సైతం మంజూరు చేసినట్లు తెలిపారు. అట్టి స్థలంలో గుట్టలు, రాళ్ళు ఉన్నాయని అంటున్నందున దానిని కొంతవరకు చదును చేయించి మౌలిక వసతులు కల్పించేందుకు ఇప్పటికే కేటాయించిన రూ. 30 లక్షల నిధులకు అదనంగా మరిన్ని నిధుల మంజూరుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇప్పటికే అమడబాకుల తండాలో క్రైస్తవ ప్రార్థనా మందిరానికి అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు. వెంకటాపూర్ గ్రామంలో చర్చి నిర్మాణానికి ఉన్న సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా జిల్లాలోని క్రైస్తవ ప్రార్థనా స్థలాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. క్రిస్టియన్ మైనార్టీ మహిళలకు ఇప్పటికే జిల్లాలో ఉచితంగా కుట్టు మిషన్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం ద్వారా మైనార్టీలకు అమలు చేసే అన్ని సంక్షేమ, అభివృద్ధి పథకాలను జిల్లాలో పారదర్శకంగా అర్హులైన వారికి అందేవిధంగా చూస్తామని కలెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాస్టర్లు తమ సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. భారత దేశంలో క్రైస్తవులు అణచివేతకు గురి అవుతున్నారని, ఇటు ఎస్సీ సర్టిఫికెట్ దొరకక అటు బి.సి. (సి) సర్టిఫికెట్ దొరకక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. గ్రామాల్లో, పట్టణాల్లో క్రైస్తవ ప్రార్థనా మందిరాలు నిర్మించుకోవడానికి ఇతర మతస్తులు అడ్డుపడుతున్నారని అదే విధంగా ప్రభుత్వ పరంగాను చర్చిల నిర్మాణానికి అనుమతులు ఇవ్వడం లేదన్నారు. తమ స్వంత ఇళ్లలోనే చర్చిగా చేసుకొని సువార్తలు చెప్పుకుందామనుకుంటే కూడా అభ్యంతరాలు తెలుపుతున్నారని చైర్మన్ దృష్టికి తెచ్చారు. సమాజంలో ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా చాలా వివక్షకు గురవుతున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో, ప్రతి మండలంలో చర్చి నిర్మాణానికి ప్రభుత్వ స్థలాలకు కేటాయించాలని, ప్రతి గ్రామంలో సమాధుల కొరకు స్థలం కేటాయించాలని వాటికి ప్రహరీలు ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ప్రతి మండల కేంద్రంలో, పట్టణ కేంద్రములో క్రిస్టియన్ సామాజిక భవనం మంజూరు చేయాలని కోరారు. మైనారిటీ ముస్లింలకు హజ్ యాత్రకు ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం చేస్తున్నట్లే క్రైస్తవులకు జెరూసలేం యాత్రకు వెళ్ళేందుకు ఆర్థిక సహాయం ప్రభుత్వం ద్వారా అందజేయాలని కోరారు. క్రైస్తవులు తమ ఇళ్ళలో ప్రార్థన చేసుకునే హక్కును కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి అఫ్జలుద్దీన్, జిల్లాలోని పాస్టర్లు, క్రిస్టియన్ మత పెద్దలు, సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఇక్ఫాయ్ టెక్, హైదరాబాద్‌లో "ప్రాంప్ట్ ఎల్ఎల్ఎం ఇంజనీరింగ్ విద్యార్థులతో అప్లికేషన్ బిల్డింగ్ పై రెండు రోజుల వర్క్ షాప్

**శంకర్‌పల్లి సెప్టెంబర్ 16(ప్రజాస్వరం):** శంకర్‌పల్లి మండల పరిధిలోని దొంతాన్ పల్లి గ్రామ శివారులో గల ఇక్ఫాయ్ టెక్, హైదరాబాద్‌లో సెప్టెంబర్ 15,16 తేదీలలో "ప్రాంప్ట్ ఎల్ఎల్ఎం ఇంజినీరింగ్ విద్యార్థులతో అప్లికేషన్ బిల్డింగ్" అనే రెండు రోజుల వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఏఐ & డిఎస్ విభాగం, సిఎస్ సి విభాగం సంయుక్తంగా నిర్వహించాయి. ఈ వర్క్‌షాప్ సమన్వయ బాధ్యతలను ఏఐ & డిఎస్ విభాగానికి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ డా. ఎ. శ్రీలక్ష్మి నిర్వహించారు. వర్క్‌షాప్ సెషన్లను రిసోర్స్ పర్సన్ గా ఎన్విడియా యూనివర్సిటీ అంబాసడర్ డా. అర్పితా గుప్తా ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రారంభ సమావేశానికి ప్రొఫెసర్ కె. ఎల్. నారాయణ డైరెక్టర్, డా. జి. రవి, చీఫ్ స్ట్రాటజీస్, డా. పి. పవన్ కుమార్, హెచ్ఓడి ఏఐ & డీఎస్, డా. పి. రోహిణి, హెచ్ఓడి సిఎస్ సి, అధ్యాపకులు, విద్యార్థులు హాజరయ్యారు. డా. నారాయణ మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ భవిష్యత్తు ప్రాముఖ్యతను వివరించారు. డా. రవి మాట్లాడుతూ విద్యార్థులు తమ అండర్గ్ గ్రాడ్యుయేట్ చదువుతో పాటు అదనపు నైపుణ్యాలు, ప్రత్యేకంగా ఏఐ, జనరేటివ్ లెర్నింగ్ నేర్చుకోవాల్సిన అవసరాన్ని ఉద్ఘాటించారు. డా. ఎ. శ్రీలక్ష్మి రిసోర్స్ పర్సన్ ను విద్యార్థులకు పరిచయం చేశారు. అనంతరం, వర్క్‌షాప్ సెషన్లు చురుకుగా సాగాయి. విద్యార్థులు ఎల్ఎల్ఎం అప్లికేషన్ డెవలప్మెంట్, ప్రాంప్ట్ ఇంజినీరింగ్, ప్రాక్టికల్ వ్యాయామాలలో పాల్గొని ఉపయోగకరమైన జ్ఞానాన్ని సంపాదించారు. ఈ రెండు రోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నందుకు విద్యార్థులు సంతోషం వ్యక్తం చేసి, ఎన్విడియా క్యాంపస్ అంబాసడర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వర్క్‌షాప్ తమకు ఎంతో ఉపయోగపడిందని అభిప్రాయపడ్డారు.



# కడియం శ్రీహరి దారెటు? రాజీనామా చేస్తారా?

**తెలంగాణ బ్యూరో సెప్టెంబర్ 16(ప్రజాస్వరం):**

తెలంగాణ రాజకీయాల్లో ఇటీవల పార్టీల మార్పులు చేర్పులు చర్చనీయాంశంగా మారాయి. ఈ నేపథ్యంలో స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరిస్థితి ప్రత్యేక దృష్టిని ఆకర్షిస్తోంది. పార్టీ ఫిరాయింపు కేసుపై స్పీకర్‌కి ఇంకా సమాధానం ఇవ్వని ఆయన తదుపరి నిర్ణయం ఏంటనేది రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

**బిఆర్ఎస్ లోనే కొనసాగుతారా?**

ఇతర ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేల తరహాలోనే కడియం శ్రీహరి కూడా "నేను ఇంకా బిఆర్ఎస్ లోనే ఉన్నాను" అని సమాధానం ఇస్తారా అన్న ప్రశ్న ముందుకొస్తోంది. ఇలా చెబితే ప్రస్తుత రాజకీయ తుఫాన్ నుంచి బయటపడే అవకాశం ఉంది. అయితే, పార్టీ మార్పు ఊహాగానాలు ఆగిపోతాయా? లేక కొత్త సవాళ్లు ఎదురవుతాయా అన్నది చూడాలి.

**రాజీనామా చేసి రిస్క్ తీసుకుంటారా?**

రాజీనామా చేసి ఉపఎన్నికలో పోటీ చేసి మళ్లీ గెలిచి విమర్శకుల నోరు మూయించాలని శ్రీహరి ఆలోచిస్తున్నారని చర్చ వినిపిస్తోంది. ఆయనకు ఉన్న ప్రాంతీయ స్థాయిలోని ప్రభావం దృష్ట్యా ఇది సాధ్యమేనని కొందరు అంటున్నారు. అయితే, ఇది పెద్ద రిస్క్‌గానే పరిగణించబడుతుంది. ఎన్నికల్లో పరిస్థితులు ఎప్పుడూ అనుకున్నట్లుగా మారకపోవచ్చని రాజకీయ విశ్లేషకులు గుర్తుచేస్తున్నారు. ఇంతకుముందు కడియం శ్రీహరి ఇదే తన చివరి ఎన్నికలని ప్రకటించారు. అలాంటప్పుడు ఇప్పుడు రాజీనామా చేసి మరోసారి ఎన్నికలను ఎదుర్కోవాలనే నిర్ణయం తీసుకుంటారా అన్న అనుమానం ఉంది. ఆయన నిజంగా మళ్లీ బరిలో దిగితే, అది రాజకీయ లెక్కలతో కూడిన వ్యూహాత్మక నిర్ణయం అవుతుంది. లేకపోతే తన ప్రస్తుత స్థానం కొనసాగిస్తూ సమాధానం ఇచ్చి వ్యవహారాన్ని ముగించుకోవచ్చనే అంచనాలు ఉన్నాయి.



## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

- వారి సమస్యలను అసెంబ్లీలో చర్చించాలి
- పలువురు విశాఖ నగర ఎమ్మెల్యేలకు జర్నలిస్టు సంఘాల జేఏసీ వినతి

**విశాఖపట్నం, సెప్టెంబర్ 16(ప్రజాస్వరం):** జర్నలిస్టుల సమస్యలను అసెంబ్లీలో చర్చించి పరిష్కరించాలని కోరుతూ జర్నలిస్టు సంఘాల జేఏసీ ప్రతినిధులు పలువురు విశాఖ నగర ఎమ్మెల్యేలకు మంగళవారం వినతి పత్రాలు అందజేశారు. సీతమ్మ పేటలో టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, సీతమ్మధారలో విశాఖ ఉత్తర ఎమ్మెల్యే, బిజెపి శాసనసభ పక్ష నేత విష్ణుకుమార్ రాజు, విశాఖ దక్షిణ ఎమ్మెల్యే, జనసేన జిల్లా అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్ లను కలసి సమస్యలు వారితో చర్చించారు. ప్రెస్ అక్రిడేషన్ల జీవో నెం. 84ను సవరించి స్థానిక దినపత్రికలకు అక్రిడేషన్లు పెంచాలని కోరారు. జర్నలిస్టులకు నాలుగు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు, ఇతర రాష్ట్రాలలో మాదిరిగా రూ.10వేల చొప్పున పెన్షన్, ప్రమాద భీమా, జర్నలిస్టులపై దాడుల నివారణకు నియంత్రణ కమిటీలు పునరుద్ధరణ, స్థానిక పత్రికలన్నింటికీ చేయూత నివ్వాలని కోరారు. ఈ సమస్యలను ప్రత్యేకంగా అసెంబ్లీలో చర్చించాలని వారి సంక్షేమానికి రూ.200 కోట్ల బడ్జెట్ కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై ఎమ్మెల్యేలు సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే కలిసిన వారిలో లోకల్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పి సత్యనారాయణ, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె.చంద్రమోహన్, ఏపీఎంఎఫ్ జిల్లా అధ్యక్షుడు కె. కిరణ్ కుమార్, సీనియర్ జర్నలిస్టు బాలభాను, పి. శంకర్, ఆర్. అబ్బాస్, ఎం. శ్రీహరి తదితరులు ఉన్నారు.

## ఆదానీ సిమెంటుకు పెదగంట్యాడ భూ కేటాయింపులు రద్దు చేయాలి




**విశాఖపట్నం, సెప్టెంబర్ 16(ప్రజాస్వరం):** పెదగంట్యాడలో అదానీ గంగవరం గ్రైడింగ్ సిమెంట్ యూనిట్‌కు భూ కేటాయింపులు, అనుమతులు రద్దు చేయాలని, జనావాసాలకు దూరంగా పరిశ్రమలు ఏర్పాటు చేయాలని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు డిమాండ్ చేసారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.కె.ఎస్.వి.కుమార్, వి.క్రిష్ణారావులతో కలిసి సిఐటియు జిల్లా కార్యాలయంలో ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గునాయుడు మాట్లాడుతూ విశాఖ జిల్లా పెదగంట్యాడ మండలం సర్వే నెంబరు 97పి, 98,99పి, 101పి లో సుమారు 20ఎకరాల భూమిని ఆదానీ మెస్సర్స్ అంబూజా సిమెంట్స్ లిమిటెడ్‌కు గంగవరం సిమెంట్ గ్రైడింగ్ యూనిట్ ఏర్పాటుకు కట్టబెట్టడానికి కూటమి ప్రభుత్వం సిద్ధపడుతోంది. ఇందుకు అక్టోబరు 8న ప్రజాభిప్రాయసేకరణ చేపడుతున్నట్లు ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ప్రకటన విడుదల చేసింది. సాగరతీరం, స్టీల్‌ప్లాంట్, జనవాసాలకు మధ్య ఈ పరిశ్రమ ఏర్పాటు వలన పెదగంట్యాడ, గాజువాక, గంగవరం ,మల్కాపురం పరిసర ప్రాంతాల్లో నివాసముంటున్న సుమారు 12లక్షల మంది ప్రజల ఆరోగ్యాలకు, జీవరాసులకు హాని జరుగుతుంది. ఈ పరిశ్రమ వలన గాలి, నీరు, భూగర్భ జలాలు కలుషితమవుతాయి. శబ్ధ కాలుష్యం పెరుగుతుంది. భారీ వాహన రాకపోకలు పెరిగి ప్రమాదాలు పెరుగుతాయి. ప్రాణనష్టం అధికమవుతుంది. ఈప్రాంతం గుండా ప్రతిరోజు కొన్ని వేలమంది ఉద్యోగులు, కార్మికులు, ప్రజలు ప్రయాణాలు సాగిస్తున్నారు. వీరికి రక్షణ వుండదు. ఈ పరిశ్రమకు కేటాయించదలచిన భూముల్లో వృక్షాలు, కొన్ని రకాల వణ్యప్రాణులు కనుమరుగవుతాయి. అదానీ ప్రయోజనాల కోసం 12 లక్షల మంది ప్రజలు, జీవరాసుల ప్రాణాలను ఫణంగా పెట్టడం అన్యాయం. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గార్లు వెంటనే జోక్యం చేసుకోవాలి. ఈ భూ కేటాయింపులు, అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేసారు.

అదానీ గంగవరం సిమెంటు గ్రైడింగ్ పరిశ్రమ ఏర్పాటువలన అదనపు కాలుష్యం తప్ప ఈ ప్రాంత ప్రజలకు ఒరిగిందేమి లేదు. కేవలం 60 పర్మినెంటు, 200మందికి కాంట్రాక్టు ఉపాధి మాత్రమే లభిస్తుంది.అది కూడా స్థానికులకు ఇస్తారన్న గ్యారంటీలేదు. అదానీ గంగవరం పోర్టు కాలుష్యం వలన ఇప్పటికే గంగవరం, గాజువాక, మల్కాపురం ప్రాంతాల ప్రజలు తీవ్ర రోగాల బారినపడుతున్నారు. ఇళ్లలోపలకు రసాయనాలు, దుమ్ము, పొడరు వచ్చి చేరుతున్నాయి. మహిళలకు గర్భస్రావాలవుతున్నాయి. వయస్సులతో నిమిత్తం లేకుండా అన్ని తరగతుల ప్రజలు రోగాల బారినపడి ఆసుపత్రుల పాలవుతున్నారు. దీనికి తోడు ఆదానీ సిమెంటు పరిశ్రమ వస్తే ఈప్రాంత ప్రజల జీవితాలు మరింత దుర్భరమవుతాయి.



## పండుగలను ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత కేసీఆర్‌దే : మాజీ మంత్రి

**మహేశ్వరం సెప్టెంబర్ 16(ప్రజాస్వరం):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా చెరువుల్లో చేప పిల్లలను వేయలేదని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మంగళవారం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని రావిర్యాల చెరువును, బతుకమ్మ ఘాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ, బోనాల పండుగలను ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో మిషన్ భగీరథ పథకం ద్వారా చెరువుల్లో పూడికతీత చేయడంతో చెరువులు సుందరంగా తీర్చిదిద్దబడ్డాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుల వృత్తులను నిర్వీర్యం చేసిందన్నారు. ముదిరాజు, గంగపుత్ర కులస్థులు జీవనోపాధి కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బతుకమ్మ ఘాట్ల వద్ద ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపాలిటీ కమిషనర్ వాణి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు లక్ష్మయ్య యాదవ్, రవి నాయక్, రెడ్డిగల్ల సుమన్, సురేష్, సామెల్ రాజ్, పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమానంతో తోటి విద్యార్థులపై దాడి.. ఏకంగా 30 మంది..?




**దేవరకద్ర సెప్టెంబర్ 16(ప్రజాస్వరం):** తోటి విద్యార్థులపై దాడి చేసి గాయపరిచిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దేవరకద్ర మండల కేంద్రంలోని చిన్న చింతకుంట మండల కేంద్రానికి సంబంధించిన మహాత్మ జ్యోతిబాపూలే సాంఘిక సంక్షేమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న నలుగురు విద్యార్థులు ఉపాధ్యాయులకు తోటి విద్యార్థుల చెడు అలవాట్ల గురించి సమాచారం అందిస్తున్నారన్న అనుమానంతో అదే తరగతికి చెందిన 30 మంది విద్యార్థులు ఆ నలుగురు విద్యార్థులపై దారుణంగా దాడి చేసి గాయపరిచారు. గాయపడిన విద్యార్థులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం రాత్రి 11 గంటల సమయంలో తలుపులు మూసి విపరీతంగా దాడి చేసి ఎవరికైనా చెబితే ఎక్కువ కొడతామని బెదిరించడంతో గాయపడిన విద్యార్థులు విషయం ఎవరికీ చెప్పకుండా దాచారు. ఆ విషయాన్ని వంట మనిషి ద్వారా పాఠశాల ప్రిన్సిపాల్ కు తెలపడంతో గాయపడిన విద్యార్థిని అడగగా ఆ విద్యార్థి జరిగిన సంఘటన చెప్పినట్లు తెలిపారు. జరిగిన సంఘటనపై ప్రిన్సిపాల్‌ను వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ.. గాయపడిన విద్యార్థుల తల్లిదండ్రులను దాడి చేసిన విద్యార్థుల తల్లిదండ్రులను, మాపై అధికారులకు తెలిపామని అన్నారు. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ మేరకు దాడి చేసిన వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని ప్రిన్సిపాల్ తెలిపారు.

## బాలికపై అత్యాచారం: 60 ఏళ్ల వృద్ధుడికి 24 ఏళ్ళ శిక్ష విధిస్తూ నల్గొండ కోర్టు సంచలన తీర్పు



**నల్గొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16(ప్రజాస్వరం):** పదేళ్ల బాలికపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో 60 ఏళ్ల వృద్ధుడికి న్యాయస్థానం కఠిన శిక్ష విధించింది. నల్గొండ జిల్లాలో సంచలనం సృష్టించిన ఈ ఘటనలో నిందితుడిపై నేరం రుజువు కావడంతో 24 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు జరిమానా విధిస్తూ మంగళవారం కీలక తీర్పు వెలువరించింది. నల్గొండ మండలం అన్నెపర్తి గ్రామంలో 2023 మార్చి 28న ఈ దారుణం చోటుచేసుకుంది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఒంటరిగా నిద్రిస్తున్న పదేళ్ల బాలికపై అదే గ్రామానికి చెందిన వృద్ధుడు అత్యాచారానికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న బాలిక తల్లిదండ్రులు మరుసటి రోజు నల్గొండ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు, నిందితుడిని అరెస్టు చేసి దర్యాప్తు చేపట్టారు. దాదాపు రెండేళ్లకు పైగా సాగిన విచారణ అనంతరం, సాక్ష్యాధారాలను పరిశీలించిన కోర్టు నిందితుడిని దోషిగా నిర్ధారించింది. ఈ మేరకు అతనికి 24 ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ. 40,000 జరిమానా విధించింది. అంతేకాకుండా, బాధితురాలికి ప్రభుత్వం తరఫున రూ. 10 లక్షల నష్టపరిహారం అందించాలని కూడా కోర్టు తన తీర్పులో ఆదేశించింది.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR: PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999